# భారత శక్తి®

VOICE OF INDIAN

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:41 హైదరాబాద్, శుక్రవారం, 25 జూలై 2025 పేజీలు: 12 వెల: 1.00


## అమెరికాలో జీటీఏ చాప్టర్లు ప్రారంభం

, హైదరాబాద్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్ని దాదాపు 43 దేశాల్లో చాటుతున్న తెలంగాణ గ్లోబల్ అసోసియేషన్ (జీటీఏ) అమెరికాలోని న్యూజెర్సీ, న్యూయార్క్ రాష్ట్రాల్లో జీటీఏ చాప్టర్లు ప్రారంభించింది. ఇటీవల న్యూజెర్సీలో జరిగిన కార్యక్రమానికి పార్సిప్పనీ మేయర్ జేమ్స్ ఆర్‌బార్బేరియో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జీటీఏ న్యూజెర్సీ, న్యూయార్క్ చాప్టర్ అధ్యక్షుడిగా కపిడి శ్రీనివాస్‌రెడ్డిని ఎన్నుకున్నారు. అమెరికాతో పాటు ప్రపంచవ్యాప్తంగా జీటీఏ కార్యకలాపాలు విస్తరణకు కృషి చేస్తానని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. "మూడేళ్ల క్రితం ప్రారంభమైన జీటీఏ 43 దేశాలకు విస్తరించింది. ఈ ఏడాది డిసెంబరులో హైదరాబాద్‌లో సమావేశాన్ని నిర్వహిస్తాం.

## నేటి భారతం..

దేశంలోనే గొప్ప నగరం అని చెప్పుకుంటిమి..
కాలర్ ఎగరేసుకుంటూ గప్పాలు కొంటుకుంటిమి..
ఒకడేమో డల్లాస్ అనబట్టే..
ఇంకొకడేమో ఇంకేదో అనబట్టే..
ఎవరు పాపం చేశారన్నది పక్కనబెడితే..
మహానగర ప్రజలకు ఏమిటీ శాపం..?
వారం రోజుల వరకు ఆహ్లాదకరంగా కనిపించిన నగరం..
ఇప్పుడు నీటి గుంటలతో.. చెరువులను తలపిస్తోంది..
బయటకి రావాలంటేనే భయం వేస్తోంది..
ఏ రోడ్ మీద ఎక్కడ ఎప్పుడు
మునిగిపోతామో తెలియని పరిస్థితి..
ఇదేనా డల్లాస్.. ఇదేనా సింగపూర్..?
నాలాలను ఆక్రమించి నిర్మాణాలు చేస్తుంటే..
ప్రభుత్వాలు అరికట్టాల్సింది పోయి..
అక్రమ నిర్మాణదారుల మోచేతి
నీళ్లు తాగుతున్నాయి..
వర్షాకాలం వచ్చిందంటే చాలు అసలు
బ్రతుకుతామా..? అన్న సందేహం కలుగుతోంది..
ఈ పరిస్థితుల్లో మార్పు రాదా ఇంక..?

– బోయినపల్లి రమణ
( సీనియర్ జర్నలిస్ట్ )




# మా వద్ద 88 కోట్ల పేజీల డేటా ఉంది

ప్రజల సమ్మతితో సేకరించిందే
అందుకే కులగణన సర్వేను ఎవరూ సవాల్ చేయలేరు
ఏఐసీసీ సదస్సులో సీఎం రేవంత్

12లో



## 50 శాతం రిజర్వేషన్ల గోడ బద్దలు కొడతాం

12లో

## అవినీతి కాలుష్యం వెదజల్లుతున్న కాలుష్య నియంత్రణ మండలి.. !

### ( బడా బాబుల అడుగులకు మడుగులొత్తుతున్న అధికారులు.. )

- నరక కూపంగా మారుతున్న తెలంగాణ పచ్చని భూములు..
- విష్యతుల్యమవుతున్న భూమి, నీరు, గాలి..
- జీవచ్ఛవాల్లా బ్రతుకునీడుస్తున్న తెలంగాణ ప్రజానీకం..
- మీడియా కోడ్డైకూస్తున్నా లంచాల మత్తులో జోగుతున్న అధికార గణం..
- పర్యవేక్షణ లేదు.. పట్టించుకోవడం అనేది అసలే లేదు..
- ఔషధాల తయారీ పేరుతో గరళాన్ని ఉత్పత్తి చేస్తున్న కంపెనీలు..
- చట్టాలు, నియమాలు, నిబంధనలు పేపర్లవరకే పరిమితం..
- భగవంతుడు ఇచ్చిన ప్రకృతిని చిన్నాభిన్నం చేస్తున్న దౌర్భాగ్యం..
- రాష్ట్ర వ్యాప్తంగా వందలాది కెమికల్ తయారీ ఫ్యాక్టరీలు..
- కాలుష్యం ఒకవైపు, భయంకరమైన ప్రమాదాలు మరోవైపు..
- సామాన్యుడి జీవితం పెద్దల ధనదాహానికి బలికావాల్సిందేనా..?
- ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్






### అందిస్తున్న పరిశోధనాత్మక కథనం..

కాలుష్యం ఇప్పుడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న భయంకర మహమ్మారి.. కాలుష్య కోరల్లో చిక్కి ప్రజలు విల విలలాడిపోతున్నారు.. జీవచ్ఛవాల్లా బ్రతుకును ఈడుస్తున్నారు.. ఇది ఎవరూ కాదనలేని భయంకర వాస్తవం.. మరి దీనికి కారణం ఎవరు..? నేల, నీరు, గాలి ఇలా ప్రకృతిలోని అన్ని సజీవ వ్యవస్థలు నిర్వీర్యం అయిపోతున్నాయి.. కాలుష్యాన్ని నివారించడానికి, అరికట్టడానికి ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నియమించిన కాలుష్య నియంత్రణ మండలి సైతం అవినీతి కాలుష్యంతో మునిగి తేలుస్తోంది.. అధికారులు లంచాల మత్తులో జోగుతున్నారు.. బాధ్యతగా నిర్వర్తించాల్సిన విధులను వీధుల్లో విసిరేసిన చెత్త మాదిరిగా వదిలేస్తున్నారు.. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే.. చివరికి పీల్చుకోవాల్సిన గాలిని సైతం కొనుక్కోవాల్సిన గడ్డు పరిస్థితులు ఎదురౌతాయి.. ఇది వినడానికే భయం వేస్తుంది.. భగవంతుడు మనిషికి ఇచ్చిన విలువైన ఆస్తులు గాలి, నీరు, నేల వీటిని స్వేచ్ఛగా అనుభవించే హక్కు ఈ భూమ్మీద బ్రతుకీడుస్తున్న ప్రతి ప్రాణికీ ఉంది.. కానీ అవినీతి కీచకులు ఆడుతున్న వికృత క్రీడలో ఈ హక్కు కాలరాయబడుతోంది.. దీనికి అంతం పలకకపోతే భవిష్యత్తులో ఎన్నెన్నో విపత్తులను ఎదుర్కోవాల్సి వస్తుంది..



## శాస్త్రీయంగా సమగ్రంగా తెలంగాణ కులగణన

12లో



## ఎస్సీలు, బీసీల మధ్య అంతరాన్ని తగ్గించాలి



## నకిలీ ఓట్లను ఎలా అనుమతిస్తాం

### సీఈసీ జ్ఞానేశ్ కుమార్

దిల్లీ: బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పై విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్న వేళ.. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. నకిలీ ఓటర్లను ఎలా అనుమతిస్తామంటూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమర్థించుకున్నారు. గురువారం ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. "మన దేశ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం తల్లి లాంటిది

దానికి అనుగుణంగానే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను చేపట్టాం. ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేశాం. విమర్శలు, వివాదాలకు భయపడి రాజ్యాంగానికి వ్యతిరేకంగా మేం ఎలా పనిచేయగలం? చనిపోయిన ఓటర్ల పేరుతో నకిలీ ఓట్లను ఎలా అనుమతిస్తాం? శాశ్వతంగా వలస వచ్చిన వారు, రెండు ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్న వారు, విదేశీయులతో ఎలా ఓటు వేయిస్తాం? పారదర్శక పనితీరు కోసం ప్రక్షాళన చేయకూడదా? రాజకీయ సిద్ధాంతాలకు అతీతంగా దేశ పౌరులంతా ఈ ప్రశ్నలపై పునరాలోచన చేయాలి" అని సీఈసీ పేర్కొన్నారు.

## ఫ్లేవర్డ్ మిల్క్‌పై 5% జీఎస్టీనే వర్తింపు

దిల్లీ: ఫ్లేవర్డ్ మిల్క్‌పై 12 శాతానికి బదులు 5 శాతం జీఎస్టీనే వర్తింపజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. 12% జీఎస్టీ చెల్లించాలంటూ కేంద్ర ప్రభుత్వం గతంలో నోటిఫికేషన్ ఇచ్చింది. దీనిని సవాల్ చేస్తూ హెరిటేజ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మోడల్ డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్‌లు 2021లో ఏపీ హైకోర్టుకు వెళ్లాయి. ఈ నేపథ్యంలో హైకోర్టు ఆ సంస్థలకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌ను జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ప్రసన్న బి.వరాలేలతో కూడిన ధర్మాసనం విచారించింది. 'ఫ్లేవర్డ్ మిల్క్‌ను ఐటం నంబరు 403 కింద పరిగణించి 5% పన్ను విధించాలా? ఐటం నంబరు 9930గా గుర్తించి 12% పన్ను విధించాలా అన్నది పిటిషన్‌లో ప్రధాన ప్రశ్న. ఈ సమస్యపై ఇప్పటికే సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. దాని ప్రకారం ఫ్లేవర్డ్ మిల్క్‌ను ఐటం నంబరు 403 కిందే పరిగణించి 5% పన్నునే విధించాలి.

భారత శక్తి
VOICE OF INDIAN

## మేకిన్ ఇండియా సక్సెస్ స్టోరీ

ఓవైపు రష్యా – ఉక్రెయిన్ యుద్ధం జరుగుతోంది. మరోవైపు ఇజ్రాయెల్ – పాలస్తీనాల మధ్య వార్ సాగుతోంది. ఇజ్రాయెల్ – ఇరాన్ల మధ్య పరిమిత యుద్ధం జరిగింది. ఇదే సమయంలో ఇండియా – పాకిస్థాన్‌ల మధ్య కూడా యుద్ధం జరిగింది. అయితే, మిగతా యుద్ధాల్లో జరగని చర్చ ఇండియా – పాకిస్థాన్ యుద్ధం తర్వాత జరుగుతోంది. అదే ఆయుధాల వినియోగం. రష్యా ఉక్రెయిన్ కన్నా బలమైన దేశం. ఇజ్రాయెల్ యుద్ధ సన్నద్ధత, ఆయుధ వ్యవస్థల విషయంలో పాలస్తీనా, ఇరాన్ కన్నా బలమైన దేశం. కానీ ఈ రెండు దేశాలు తమ ప్రత్యర్థులపై దాడులు చేసే క్రమంలో వారి బలంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. రష్యా రెండేళ్లుగా ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్నా, ఆ యుద్ధంలో విజయం సాధించలేకపోతోందన్నది ప్రధాన ఆరోపణ. ఇక ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందినప్పటికీ, ఇరాన్ వేసిన కొన్ని రాకెట్లను అడ్డుకోలేకపోయిందన్న వాదన వినపడింది. బ్రహ్మోస్ క్షిపణులు ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా మన దేశం పాకిస్థాన్‌పై తొలిసారిగా బ్రహ్మోస్ క్షిపణులను ప్రయోగించింది. ఇది ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణిగా గుర్తింపు ఉంది. భారత్ – రష్యా సంయుక్తంగా ఈ మిస్సైల్‌ను డిజైన్ చేసినప్పటికీ, మన దేశ సాంకేతికత, డిజైన్, తయారీలో భాగస్వామ్యం ఎక్కువగా ఉంది. ఈ క్షిపణికి మన దేశంలోని బ్రహ్మపుత్ర నది పేరును, రష్యాలోని మోస్క్వా నది పేర్లను కలిపి ఈ క్షిపణికి బ్రహ్మోస్గా నామకరణం చేశారు. ఈ మిస్సైల్ వేగం, కచ్చితంగా పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలు, కమాండ్ సెంటర్లను ధ్వంసం చేయడంలో కీలకంగా పనిచేశాయి. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా మన దేశీయంగా (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్) అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థ. ఇది సర్ఫేస్–టు–ఎయిర్ క్షిపణి వ్యవస్థ. ఇది మధ్య శ్రేణి క్షిపణులను, తక్కువ ఎత్తులో వచ్చే శత్రు డ్రోన్‌లను అడ్డుకునేందుకు వినియోగిస్తారు. దీని తయారీలో డీఆర్‌డీవోతో పాటు భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు కలిసి ఉత్పత్తి చేశాయి. ఆకాష్ ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్స్ 25 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంది. దీని వేగం సూపర్ సోనిక్ వేగంతో ప్రయాణిస్తుంది. అంటే శబ్దం కంటే 2.5 రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణించే క్షిపణి వ్యవస్థగా చెప్పవచ్చు. దీనికి ఉన్న మరో ప్రత్యేకత ఏంటంటే, ఇది డ్రోన్‌లు, యుద్ధ విమానాలను, హెలికాప్టర్లను, వాటితో పాటు క్రూయిజ్ క్షిపణులను కూడా అడ్డుకోగలదు. అంతేకాదు, ఒకేసారి బహుళ లక్ష్యాలను ఛేదించగలిగే సామర్థ్యం ఆకాష్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థకు ఉంది. ఇందులో ఏర్పాటు చేసిన రాజేంద్ర అనే రాడార్ వ్యవస్థ మల్టీపుల్–ఫంక్షన్ ఫేజ్డ్–అరే రాడార్ను వినియోగిస్తుంది. ఈ రాడార్ వల్ల ఒకేసారి అనేక టార్గెట్‌లను ఇది ట్రాక్ చేయగలదు. అప్పటికప్పుడు ఆ లక్ష్యాలను ఛేదించేందుకు ఆకాష్ క్షిపణులకు డైరెక్షన్ ఇవ్వగల సామర్థ్యం ఉంది. దీని ద్వారా పాకిస్థాన్ మన సరిహద్దుల నుండి ప్రయోగించిన డ్రోన్‌లను గుర్తించి, వాటిని జామ్ చేసి, ధ్వంసం చేయడంలో కీలక పాత్ర పోషించాయి. సైనిక స్థావరాలతో పాటు డ్రోన్ దాడుల నుండి ప్రజలను, వారి ఆస్తులను కాపాడటంలో విశేషంగా పనిచేశాయని చెప్పాలి. సరిహద్దులను దాటి వచ్చే డ్రోన్‌లను గుర్తించడం, వాటిని జామ్ చేసి ధ్వంసం చేయడం ఈ డీ4 యాంటీ–డ్రోన్ సిస్టమ్స్ పని. మన దేశంలోని కీలక సైనిక స్థావరాలు, వ్యూహాత్మక ప్రాంతాలు, నగరాలు, పట్టణాలను శత్రు డ్రోన్‌ల నుండి కాపాడే రక్షణ వ్యవస్థగా దీన్ని రూపొందించారు. తక్కువ రాడార్ క్రాస్ సెక్షన్ ఉన్న చిన్నపాటి డ్రోన్‌లను కూడా గుర్తిస్తుంది. డ్రోన్‌ల కమాండ్ అండ్ కంట్రోల్ సిగ్నల్‌లను, అలాగే సిగ్నల్‌లను గుర్తించి, ట్రాక్ చేస్తుంది. పగలు, రాత్రి తేడా లేకుండా డ్రోన్‌లను గుర్తించి నిర్ధారించడానికి, ట్రాక్ చేయడానికి ఇందులో ఏర్పాటు చేసిన ఎలక్ట్రో–ఆప్టికల్/ఇన్‌ఫ్రారెడ్ సెన్సార్లు ఉపయోగపడతాయి. ఇక ఇందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ అల్గోరిథంలను వాడి, ఏ లక్ష్యాన్ని గుర్తించిందో ఆ టార్గెట్ ఉద్దేశాన్ని, ముప్పు ఎక్కడ ఉంది, ఏ స్థాయిలో ఉందని అంచనా వేసి, తదనుగుణంగా వేగంగా నిర్ణయాలు తీసుకోగల సామర్థ్యం ఉంది. ఇది కృత్రిమ మేధస్సుతో కూడిన గగనతల నియంత్రణ, నివేదన వ్యవస్థగా చెప్పవచ్చు. ఏఐ ఆధారిత వ్యవస్థ. దీన్ని డీఆర్‌డీవో, ఇస్రో, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన వ్యవస్థే ఆకాష్ తీర్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ. ఇది కేవలం ఒక క్షిపణి వ్యవస్థగా చెప్పలేం. ఇది వైమానిక స్థావరాలు, రక్షణ సంస్థల ఆస్తులను శత్రువుల దాడుల నుంచి కాపాడుతుంది. శత్రువుల దాడులను ట్రాక్ చేయడం, వాటికి ప్రతిస్పందించడంలో సహాయం చేసే పాత్ర ఆకాష్ తీర్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ప్రత్యేకత. వివిధ రక్షణ వ్యవస్థల నుంచి అంటే రాడార్లు, క్షిపణి వ్యవస్థలు, శాటిలైట్స్ నుండి వచ్చే సమాచారం సేకరించి, వాటిని పరిశీలించి, అవసరమైన సమాచారాన్ని ప్రాసెస్ చేసి అందిస్తుంది. ఇందులో ఉపయోగించే ఏఐ టెక్నాలజీ ద్వారా డ్రోన్‌లు, క్షిపణులు, విమానాలను ట్రాక్ చేసి గుర్తించడం, వాటిని ఎదుర్కొనేందుకు తక్షణ నిర్ణయాలను తీసుకుంటుంది. సాధారణ ఎయిర్ డిఫెన్స్‌లతో పోల్చితే ఆకాష్ తీర్ చాలా వేగంగా లక్ష్యాలను గుర్తించి, వేగంగానే నిర్ణయాలు తీసుకుంటుంది. మానవ ప్రమేయం లేకుండానే శత్రు టార్గెట్‌లను గుర్తించి, వాటిని అడ్డుకునేందుకు రక్షణ వ్యవస్థలకు ఆదేశాలు ఇవ్వగల సామర్థ్యం ఈ వ్యవస్థ ప్రత్యేకత. డ్రోన్ స్వార్మ్ అంటే ఒకే లక్ష్యాన్ని ఛేదించేందుకు ఎక్కువ సంఖ్యలో వచ్చే డ్రోన్‌లను అడ్డుకుని నియంత్రించగల సామర్థ్యం ఆకాష్ తీర్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థకు ఉంది. పిస్టన్ డ్రోన్ అనేది పిస్టన్ ఇంజిన్‌తో నడిచే డ్రోన్. డ్రోన్‌లు సాధారణంగా ఎలక్ట్రిక్ మోటార్ల ద్వారా నడిచేలా తయారవుతాయి. ఇందుకు బ్యాటరీలను వినియోగిస్తారు. అయితే, పిస్టన్ డ్రోన్‌లు బ్యాటరీలతో వాడే ఎలక్ట్రిక్ మోటార్లతో కాకుండా పెట్రోల్ లేదా ఇతర ద్రవ ఇంధనాలతో పని చేసే పిస్టన్ ఇంజిన్‌ను వినియోగిస్తారు. పిస్టన్ ఇంజిన్‌లు ఎలక్ట్రిక్ బ్యాటరీల కంటే ఎక్కువ శక్తినిస్తాయి. ఎక్కువ సమయం పిస్టన్ డ్రోన్‌లు గాలిలో ఎగురగలవు. దీని ద్వారా సుదూర ప్రాంతాల్లో నిఘా పెట్టడానికి, మ్యాపింగ్ చేయడానికి వినియోగిస్తారు. సుదీర్ఘంగా నిర్వహించే మిషన్లకు ఇది చాలా ఉపయోగం. ఎక్కువ శక్తిని పిస్టన్ ఇంజిన్‌లు విడుదల చేయడం వల్ల ఈ డ్రోన్‌లు బరువు ఎక్కువ ఉండే పేలోడ్‌లు, కెమెరాలు, సెన్సర్‌లను తీసుకుని ప్రయాణించగల సామర్థ్యం ఉంటుంది. ఎలక్ట్రిక్ బ్యాటరీలు ఛార్జ్ టైం ఎక్కువ పడుతుంది. కానీ ఇంధనం నింపడం చాలా తేలిక, తక్కువ సమయంలోనే ఇవి పని చేసేందుకు రెడీగా ఉంటాయి. పిస్టన్ ఇంజిన్‌లు కఠినమైన వాతావరణంలోనూ, అధిక ఎత్తులో పని చేయగలవు. కొన్ని ప్రతికూలతలు లేకపోలేదు. పిస్టన్ ఇంజిన్‌లు ఎక్కువ శబ్దాన్ని చేస్తాయి. సైలెంట్ ఆపరేషన్లలో వీటిని ఉపయోగించడం ప్రమాదకరం. వీటి నిర్వహణ ఎలక్ట్రిక్ డ్రోన్‌లతో పోల్చితే కొంత కష్టమైన పని. ధర కూడా ఎక్కువ. అయితే, వీటిని ఆపరేషన్ సింధూర్‌లో వాడి ఉంటారని నిపుణులు చెబుతున్నప్పటికీ, నిర్దుష్టమైన ఆధారాలు మాత్రం లేవు. అయితే, ఈ దేశీయ తయారీ పిస్టన్ డ్రోన్ కూడా ప్రపంచవ్యాప్తంగా చర్చ సాగుతోంది. ఇలా ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియాలో భాగంగా దేశీయంగా తయారైన యుద్ధ సాంకేతికత, పరికరాలు సర్వత్రా చర్చకు దారి తీయడమే కాకుండా, ఆయా దేశాల మిలటరీ నిపుణులు ప్రశంసిస్తున్నారు. ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యధికంగా ఆయుధాలు దిగుమతి చేసుకునే దేశాల జాబితాలో తొలి ఐదు స్థానాల్లో నిలిచే భారత్ వైపు ఇప్పుడు ప్రపంచ దేశాలు చూస్తున్నాయి. దేశీయ ఆయుధ వ్యవస్థలను అవి దిగుమతి చేసుకునే అవకాశం ఉందని ఇప్పటికే ఈ దిశగా మన రక్షణ రంగ వ్యవస్థలతోనూ, కేంద్ర ప్రభుత్వంతోనూ చర్చలు సాగుతున్నాయని మిలిటరీ నిపుణులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో రక్షణ ఉత్పత్తుల్లో అమెరికా, యూరప్ దేశాలకు గట్టి పోటీనిచ్చే దిశగా ఇండియా సాగుతోందన్నది మాత్రం వాస్తవం.

# ఎమ్మెల్యేలు చెప్పేంది వినాలి వీరమల్లు

కాకినాడ, జూలై 24,

జనసేన అధినేత పవన్ కల్యాణ్ కోసం ఇరవై మంది ఎమ్మెల్యేలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారా? అంటే అవుననే అంటున్నారు. జనసేన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లో ఆ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలే ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు కూడా సహకరించడం లేదు. టీడీపీ నేతలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రోటోకాల్ పాటించకుండానే కొందరు అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో జనసేన ఎమ్మెల్యేలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లినా ఆయన పట్టించుకోవడం లేదని కొందరు అంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కలసి కూర్చుని మాట్లాడితేనే ఈ సమస్యకు తెరపడుతుందని భావిస్తున్నారు. గత ఎన్నికల్లో జనసేన పార్టీ 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయం సాధించింది. పవన్ కల్యాణ్ విజయం సాధించిన పిఠాపురం నియోజకవర్గం మినహాయించి మిగిలిన ఇరవై జిల్లాల్లో కూటమి పార్టీలోని నేతలు జనసేన ఎమ్మెల్యేలకు సహకరించడం లేదు. పిఠాపురం నియోజకవర్గంలోనూ మాజీ ఎమ్మెల్యే వర్మ తన వర్గాన్ని ప్రత్యేకంగా చూస్తున్నారు. అక్కడ కూడా జనసేన, టీడీపీకి పడటం లేదు. పిఠాపురం నియోజకవర్గంలోనే ఈ పరిస్థితి ఉంటే ఇక మిగిలిన నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉంటుందన్నది ఆలోచించాలని కోరుతున్నారు. నాగబాబుతో పాటు ఇతర నేతలు అక్కడకు వెళ్లినప్పుడు టీడీపీ కార్యకర్తలు చేసే నినాదాలు ఎలా ఉంటాయో వేరే చెప్పాల్సిన పనిలేదు. ఇక తాజాగా తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు కూడా ఇందుకు అద్దం పడుతున్నాయి. వివాదాల విషయంలో మాట్లాడాలి అంటే తాను డైరెక్ట్ గానే మాట్లాడతానని, అసలు ఇరవై ఒక్క జనసేన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తెలుసా? అని బొలిశెట్టి శ్రీనివాస్ చేసిన కామెంట్స్ మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయాన్ని తాకాయి. అందర్నీ ఒకచోట కూర్చోబెట్టి చర్చ పెడితే డి అప్పుడు తెలుస్తుంది తమ బాధ ఏంటో అని ఆయన అన్నారు. కలసి ఉంటే అందరికీ మంచిదని, లేదంటే.. వచ్చే ఐదేళ్లు అందరూ అడుక్కోవాల్సి వస్తుందని కూడా బొలిశెట్టి శ్రీనివాస్ చేసిన హెచ్చరికలు పరిస్థితికి అద్దం పడుతున్నాయి. కూటమి ధర్మం ప్రకారం అన్ని పార్టీలకు సమాన హక్కులు ఉండాలని కోరారు. మరొక వైపు జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాత్రం ఆగస్టు నెల నుంచి పార్టీ పటిష్టతపై దృష్టి పెడతానని తెలిపారు. పవన్ కల్యాణ్ మాత్రం కూటమిలోని మూడు పార్టీలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. అయితే చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు సమన్వయంతో పనిచేస్తే సరిపోదని, కింది స్థాయిలో సమన్వయం ఉండాలని జనసేన ఎమ్మెల్యేలు కోరుతున్నారు. నియోజకవర్గాల్లో తమ పరిస్థితిని తెలుసుకుంటే పవన్ కల్యాణ్ అలా మాట్లాడరని అంటున్నారు. మొత్తం మీద త్వరలోనే జనసేన ఎమ్మెల్యేలు పవన్ కల్యాణ్ కు తమ పరిస్థితులు వివరించి కూటమిలో పార్టీల సమన్వయానికి కృషి చేయాలని కోరేందుకు సిద్ధమయినట్లు సమాచారం.

తమ్ముడు... నిర్ణయం ఎప్పుడు

ఎమ్మెల్సీ నాగబాబుకు మంత్రి పదవిపై పవన్ కల్యాణ్ క్లారిటీ ఇచ్చారు. తానే మంత్రి పదవిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చేవిషయంపై ఇప్పటి వరకూ చర్చ అంటూ ఏమీ జరగలేదని తెలిపారు. అయితే ఒక విషయం మాత్రం పవన్ కల్యాణ్ చెప్పారు. చంద్రబాబు నాయుడు తీసుకోవాల్సిన నిర్ణయం తీసుకున్నారని, కానీ తాను మాత్రమే దీనిపై ఆలోచిస్తున్నానని చెప్పడంతో పవన్ కల్యాణ్ నిర్ణయం వవల్లనే నాగబాబుకు మంత్రి పదవి ఆగిందని అనుకోవాలి. రాజకీయాల్లో ఉన్నప్పుడు కొన్నిసార్లు ఇబ్బందులు తప్పవన్నకల్యాణ్ ఆగస్టులో పదవుల విస్తరణపై తుది నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. పవన్ కల్యాణ్ తాజా వ్యాఖ్యలు వింటే నాగబాబుకు మంత్రి పదవి దక్కే అవకాశం కనిపించడం లేదు. కుటుంబంలోని వారికే పదవులు ఇస్తున్నారని, ఒకే సామాజికవర్గానికి పదవులను పంచుతున్నారన్న అపప్రధను తాను ఎదుర్కొనాల్సి వస్తుందని పవన్ కల్యాణ్ నాగబాబుకు మంత్రి పదవి విషయంలో ఆలోచిస్తున్నట్లు కనపడుతుంది. ఇప్పటికే జనసేనకు చెందిన ముగ్గురు మంత్రులుంటే అందులో ఇద్దరు కాపు సామాజికవర్గానికి చెందిన వారే. శాసనమండలిలో ఉన్న ఇద్దరు కూడా కాపు సామాజికవర్గానికి చెందిన వారే. ఇక మరో మంత్రి పదవి కూడా కాపు సామాజికవర్గానికి ఇస్తే తనపై కుల ముద్ర పడుతుందేమోనని పవన్ కల్యాణ్ భయపడుతున్నట్లు తెలిసింది.... అందుకే చంద్రబాబు నాయుడు నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని మీడియా సమావేశంలో ప్రకటించి ఇన్ని నెలలు అవుతున్నా జనసేనాని వెనక్కు తగ్గినట్లు తెలిసింది. నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చినందున పార్టీకి అదనంగా లభించే రాజకీయ ప్రయోజనం కూడా ఏమీ లేదని కూడా అంటున్నారు. ఎందుకంటే నాగబాబు కూడా ఫుల్ టైం పొలిటీషియన్ కాదు. ఏపీలో స్థిర నివాసం ఉండరు. ఇవన్నీ ఆలోచించి ఆయనకు ఇవ్వడం కంటే మరొక వ్యక్తికి పదవి ఇస్తే పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం అవుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు కనపడుతుంది. నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చినా యాక్టివ్ గా లేకపోయినా, సరిగా పనితీరు కనపర్చకపోయినా తాను మాట పడాల్సి వస్తుందేమోనని వెనక్కు తగ్గినట్లు కనపడుతుంది. మొత్తం మీద ఏపీ కేబినెట్ లో ఖాళీగా ఉన్న ఒక్క పోస్టు వచ్చే నెలలో భర్తీ అవుతుందా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# జిల్లాల పేర్లు మార్పుపై కేబినెట్ సబ్‌కమిటీ

విజయవాడ, జూలై 24,

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పేర్లు మార్పుపై కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు అయింది. సభ్యులుగా మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, అనిత, జనార్ధన్‌రెడ్డి, రామానాయుడు, నాదెండ్ల, సత్యకుమార్ ఉంటారు. ప్రజల విజ్ఞప్తులపై సమగ్ర అధ్యయనం చేసి కమిటీ నివేదిక సమర్పిస్తుంది. సబ్‌కమిటీ నివేదిక ఆధారంగా జిల్లాల మార్పుపై నిర్ణయం తీసుకుంది. ప్రాంతీయ హక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలని సబ్ కమిటీకి ప్రభుత్వం సూచించింది. జిల్లాలు, మండలాలు, గ్రామాల పేర్ల మార్పు, సరిహద్దుల సవరణలపై ప్రజల నుండి సూచనలు, విజ్ఞప్తులను కమిటీ సేకరిస్తుంది. ప్రజల అభిప్రాయాలను, చారిత్రక, సాంస్కృతిక, ప్రాంతీయ అంశాలను పరిగణనలోకి తీసుకొని సమగ్ర అధ్యయనం చేస్తుంది. అధ్యయనం ఆధారంగా సమగ్ర నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి కమిటీ సమర్పిస్తుంది. ప్రభుత్వం సూచించినట్లు, ప్రాంతీయ గుర్తింపు, సాంస్కృతిక విలువలు, చారిత్రక నేపథ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి సిఫారసులు చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో 2022లో వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం 13 జిల్లాలను 26 జిల్లాలుగా పునర్విభజన చేసింది. ఈ జిల్లాల పేర్లు, సరిహద్దులు కొన్ని వివాదాస్పదంగా మారాయి. కొన్ని జిల్లాల పేర్లు, మండలాల సరిహద్దులపై స్థానికుల నుండి అభ్యంతరాలు, సూచనలు వచ్చాయి. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, పారదర్శకంగా, చారిత్రక మరియు సాంస్కృతిక ప్రాధాన్యతలకు అనుగుణంగా జిల్లాల పేర్లు, సరిహద్దులను మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజల నుండి సేకరించిన అభిప్రాయాలను పారదర్శకంగా పరిశీలించి, నిర్ణయాలు తీసుకోవాలని కమిటీకి సూచించారు. కమిటీ నిర్దిష్ట సమయంలో నివేదిక సమర్పించేలా చర్యలు తీసుకోనున్నారు. కమిటీ ప్రజల నుండి సేకరించిన సూచనలు, అధ్యయనాల ఆధారంగా నివేదిక సిద్ధం చేస్తుంది. ఈ నివేదిక ఆధారంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల పేర్ల మార్పు, సరిహద్దుల సవరణలపై తుది నిర్ణయం తీసుకుంటుంది. నిర్ణయం తీసుకునే ముందు, ప్రజల అభిప్రాయాలను విస్తృతంగా సేకరించడం, చర్చిస్తారు. ఈ చర్యను ప్రజాభిప్రాయాన్ని గౌరవించే దిశగా ఒక అడుగుగా భావిస్తున్నారు.

# విశాఖకు 20 వేలకోట్లు పెట్టుబడులు

విశాఖపట్టణం,జూలై 24, (

విశాఖపట్నం యువతకు పండుగలాంటి వార్త! టీసీఎస్, కాగ్నిజెంట్ బాటలో మరిన్ని దిగ్గజ సంస్థలు వైజాగ్ గడ్డపై పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతున్నాయి. దాదాపు రూ.20 వేల కోట్ల పెట్టుబడులతో వేలాది ఉద్యోగాలు రానున్నాయి. ఏయే సంస్థలు వస్తున్నాయి? ఎక్కడ పెట్టుబడులు పెట్టనున్నారు? యువతకు ఎలాంటి అవకాశాలు లభించనున్నాయి? విశాఖపట్నం యువతకు ఎగిరి గంతేసే వార్త. సాగర తీరం విశాఖకు మరిన్ని ప్రతిష్టాత్మక సంస్థలు తరలి రానున్నాయి. విశాఖపట్నంలో టీసీఎస్ , కాగ్నిజెంట్ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అలాగే లులు గ్రూప్ కూడా విశాఖపట్నంలో పెట్టుబడులు పెట్టనుంది. తాజాగా మరికొన్ని సంస్థలు వైజాగ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రాగా.. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశంలో ఈ ప్రతిపాదనలు ఆమోదం లభించింది. రూ.20 వేల కోట్ల పెట్టుబడులకు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదం తెలిపింది. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు మరో నాలుగు సంస్థలు ముందుకు రాగా.. ఆ ప్రతిపాదనలకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. సిఫి, సత్వా, ఏఎన్ఎస్ఆర్, బివిఎం సంస్థలు రాష్ట్రంలో రూ.20,216 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం చెప్తోంది. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో సుమారుగా రూ. 16 వేల కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టనుండగా.. దీని ద్వారా 200 మందికి ఉపాధి లభించనుంది. ఇక రెండో దశలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఈ పెట్టుబడులతో 400 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. సిఫీ టెక్నాలజీస్.. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీకి సంబంధించి సొల్యూషన్స్, సర్వీసెస్ ప్రొవైడర్‌గా పనిచేస్తుంది. సిఫీ దశల వారీగా ఏపీలో తమ సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. మధురవాడలో సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 1,500 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టనుంది. దీని ద్వారా 25,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. రెసిడెన్షియల్, కమర్షియల్ ఐటీ, ఐటీఈఎస్ పార్కులకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధిలో ఈ సంస్థకు అనుభవం ఉంది. ప్రస్తుతం 8 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తోంది.

ఎండాడలో బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుండగా.. దీని ద్వారా 15 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. కపిల్ గ్రూపునకు చెందిన బీవీఎం.. విశాఖపట్నంలో మినీ స్మార్ట్ టెక్ సిటీ ఏర్పాటు చేయనుంది. ఆఫీస్ స్పేస్, కోవర్కింగ్ స్పేస్, ఎంప్లాయీ రెసిడెన్సెస్ వంటివి ఈ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ మధురవాడలో వేయి కోట్లు పెట్టుబడి పెట్టనుండగా..10,000 ఉద్యోగావకాశాలు వస్తాయి. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు.. డిజైనింగ్, ఎస్టాబ్లిషింగ్, జీసీసీ ఆపరేటింగ్‌లో అనుభవం ఉంది. ఇండియాతో సహా పోలాండ్, యూఏఈలో కూడా కార్యకలాపాలు సాగిస్తోంది. మరోవైపు కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 113 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,94,454 కోట్ల విలువైన పెట్టుబడులు ఏపీకి రానున్నాయి. అలాగే 5,56,568 మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయని ప్రభుత్వం వెల్లడించింది.

## కమాన్ పూర్ లో కేటీఆర్ జన్మదిన వేడుకలు..!

కమాన్ పూర్,

కమాన్ పూర్ లో మాజీ మంత్రి బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు మండల కన్వీనర్ తాటికొండ శంకర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గురువారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం బీ ఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలిచే నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖల మంత్రిగా వ్యవహరించి తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన రాజీలేని పోరాటాన్ని సాగిస్తున్నారన్నారు. ప్రజా నాయకుడైనా కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ లు పోలుదాసరి సాయి కుమార్, జాబు సతీష్, నాయకులు పెండ్లి నారాయణ యాదవ్, బైరి అంజయ్య గౌడ్, పంతకాని రవి, అనవేన భూమయ్య, కొలిపాక శంకర్, ముకీద్, కొయ్యడ కుమార్ యాదవ్, ఎలాబోయిన రామ్మూర్తి, చొప్పరి శ్రీనివాస్, గుర్రం శంకర్, తోట రాజ్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు

==========================================

# మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత

### హుజురాబాద్ బస్ స్టాండ్ సందర్శన,సమస్యలు పరిష్కరిస్తాం ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం : బిజెపికి టచ్ లో కౌశిక్ ప్రణవ్

హుజురాబాద్: జూలై 24, (

ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని బస్ స్టాండ్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బస్ స్టాండ్ లో ఉన్న పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి,పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పెట్టిన తర్వాత ఇప్పటివరకు 200 కోట్ల మంది మహిళలకు ఉచిత టికెట్ లను ఇచ్చామని,6,800 కోట్ల ప్రయాణ చార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని,ఇదొక చరిత్ర అని అన్నారు. హుజురాబాద్ డిపో పరిధిలో దాదాపు 1,34,02,821మందికి సుమారు 53 కోట్లు ప్రయాణ ఛార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లో చేసి చూపెట్టింది అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని,విమర్శించనవారే కితాబు ఇస్తున్నారని అన్నారు. మహిళలను ఆర్థికంగా చేయూత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో మహిళా సంఘాలకు బస్ నడుపుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం నుండి కల్పించామని అన్నారు. విజయవంతంగా పథకాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. దళిత బంధు ఆపి దళిత బంధు విషయంలో కౌశిక్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నాడని,ఉప ఎన్నికల సమయంలో ప్రారంభమైన దళిత బంధు పథకం హుజురాబాద్ నియోజకవర్గంలో అందరికి ఇవ్వకుండా కౌశిక్ రెడ్డి కుట్రలు చేశారని అన్నారు. ప్రభుత్వ విప్ గా,ఎమ్మెల్సీ గా ఉండి ఆనాడు దళిత బంధు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని అన్నారు. కేవలం ఓట్ల రాజకీయం కోసం వారిని వాడుకున్నారే తప్ప వారి అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోపే దళిత సంఘాల నాయకులకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వ పెద్దలకు ఈ సమస్యపై పలు దఫాలు చర్చించగా గత జనవరిలో ఫ్రీజింగ్ ఎత్తివేశామని, ప్రభుత్వంలో ఉండి చేయలేక ఇప్పుడు మా ప్రభుత్వం చేస్తుంటే కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నాడని,దళితులు ఎవరు అధైర్యపడిద్దని, ఆలస్యమైన అర్హులైన ప్రతి లబ్దిదారునికి దళిత బంధు నిధులు అందజేస్తామని, దళారులను నమ్మి మోసపోవద్దని అని అన్నారు. ఇండ్లు , ప్రభుత్వ పథకాలను అందరికీ అందజేసేలా కృషి చేస్తా అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మింగుడు పడడం లేదని, అధికారంలో ఉన్నప్పుడు ఒక్క ఇళ్ళు అయినా హుజురాబాద్ పేద ప్రజలకు ఇచ్చాడా అని ప్రశ్నించారు? కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా పంచలేదని,ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో 3500 ఇళ్లను మొదటి విడతగా అందజేశామని,బేస్మెంట్ వరకు పూర్తైన ఇళ్లకు డబ్బులు కూడా పడ్డాయని, మొదటి కౌశిక్ రెడ్డి కళ్ళు పెద్దగా చేసి చూస్తే ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలు కనిపిస్తాయని అన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి -ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ : యు ఎస్ పి సి

మందమర్రి జూలై 24,

ఈ రోజు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు ఎస్ పి సి)మందమర్రి మండలం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై నిర్వహించే దశలవారీ పోరాటంలో భాగంగా మందమర్రి మండల తహసీల్దార్ గారి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యుఎస్ పి సి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, పిఆర్సి ని ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్ డీఎ లను వెంటనే చెల్లించాలని, సిపిఎస్ ను రద్దుచేసి, ఓ పి ఎస్ ను అమలు చేయాలని, 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ, వారి వారి సొంత జిల్లాలకు పంపించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు జిఓ 25ను సవరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, టైం స్కేల్ ఇవ్వాలని, వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్ టైం ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల, పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దు చేసి జిఓ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు ఎస్ పి సి) నాయకులు పోడేటి సంజీవ్, భూక్యా కిరణ్ కుమార్, దేవ రమేష్,ం అనంతరావు, ం వెంకటలక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అధికారులు అందరూ కలిసి సమన్వయంతో పనిచేయాలి.

గోదావరిఖని

:శాంతి భద్రతల, నేరాల నియంత్రణ విషయంలో పోలీస్ అధికారులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో అనుభవం, నిబద్దత, క్రమశిక్షణ తో పనిచేయాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్., పోలీస్ అధికారులకు సూచించారు. నేరా సమిక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం నాడు కమిషనరేట్ కార్యాలయములో అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గత ఆరు నెలల కాలంలో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమిక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .... ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ క్రైమ్స్ పై శ్రద్ద పెట్టాలి.

# కొలికపూడి యూ టర్న్

విజయవాడ, జూలై 24,

రాజకీయాలు ఎప్పుడు ఒకే విధంగా ఉండవు. ఒకే విధంగా ఉంటే అవి రాజకీయాలు కావు.. అప్పటిదాకా పరస్పర విమర్శలు చేసుకున్న వారు కలిసిపోతారు. అప్పటిదాకా కలిసి ఉన్న నాయకులు విడిపోతారు.. అందువల్లే రాజకీయాలను ఎవరూ స్పష్టంగా అంచనా వేయలేరు. ఇలానే జరుగుతుందని చెప్పలేరు. ఇందుకు ఉదాహరణే ఇది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం గత ప్రభుత్వ తప్పులను వెలికి తీసే పనుల్లో కూటమి ప్రభుత్వం పడింది. ఇందులో భాగంగానే అక్రమాలకు పాల్పడ్డారంటూ కొంతమంది నేతలను కూటమి ప్రభుత్వం అరెస్టు చేయించింది.. అందులో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు ఒకరు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగుతున్నారు. అయితే లిక్కర్ కుంభకోణంలో ఆయన ప్రధాన పాత్రధారి అని.. వేల కోట్లను వేరే వైపు మళ్ళించారని ఆరోపిస్తూ ప్రత్యేక దర్యాప్తు బృందం అభియోగాలు నమోదు చేసింది.. దీనికోసం బలమైన సాక్షాలను.. బలమైన ఆధారాలను కోర్టు ముందు ప్రవేశపెట్టింది. న్యాయమూర్తి అనుమతితో ఆయనను రిమాండ్ కు తరలించింది. ప్రస్తుతం మిధున్ రెడ్డి రాజమండ్రి జైల్లో ఉన్నారు. ఆయనను పరామర్శించడానికి తండ్రి రామచంద్ర రెడ్డి రాజమండ్రి వచ్చారు. రామచంద్ర రెడ్డి రాజమండ్రి విమానాశ్రయంలో ఉండగా ఆయనను టిడిపి ఎమ్మెల్యే కోలికపూడి శ్రీనివాసరావు కలిశారు. ఈ సందర్భంగా వారు ఇద్దరు కాసేపు మాట్లాడుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో సందడి చేస్తోంది. కొలికపూడి శ్రీనివాసరావు ఏం మాట్లాడారు? దానికి రామచంద్రారెడ్డి ఏం చెప్పారు? అసలు వీరిద్దరికి మాట్లాడుకోవాల్సిన అవసరం ఏం వచ్చింది? కొలికపూడి శ్రీనివాసరావు పార్టీ మారుతున్నారా? అనే ప్రశ్నలు ప్రస్తుతం ఏపీ రాజకీయాలలో చక్కర్లు కొడుతున్నాయి.ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి కొలికపూడి శ్రీనివాసరావు వివాదాస్పద పనులు చేస్తున్నారు. వివాదాలు కు కేంద్ర బిందువుగా మారారు. దీంతో ఆయనపై టిడిపి అధిష్టానం ఆ గ్రహంగా ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. గతంలో కొలికపూడి శ్రీనివాసరావు టిడిపి ఆస్థాన మీడియాలో కనిపించేవారు. ఆయన విశ్లేషకుడిగా దర్శనమిచ్చేవారు. ఎప్పుడైతే టిడిపి అధిష్టానం ఆయన మీద ఆగ్రహంగా ఉందో.. అప్పటినుంచి శ్రీనివాసరావును టిడిపి ఆస్థాన మీడియా పక్కన పెట్టింది. మరోవైపు ఆయనపై వ్యతిరేకంగా కథనాలను ప్రచురిస్తోంది. ప్రసారం కూడా చేయిస్తోంది. ఇదే నేపథ్యంలో వైసీపీకి అనుకూలంగా ఉండే మీడియా శ్రీనివాసరావుకు పాజిటివ్ వార్తలు రాస్తూ ఉండడం విశేషం. అయితే అప్పట్లోనే శ్రీనివాసరావు వ్యవహార శైలి వేరే విధంగా ఉండడంతో ఆయన తన ఎమ్మెల్యే పదవికి



రాజీనామా చేస్తారని వార్తలు వినిపించాయి. అయితే ఆ తర్వాత అలాంటిది ఏమీ లేదని సంకేతాలు ఇవ్వడంతో ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి శ్రీనివాసరావు నియోజకవర్గంలో అనేక వివాదాస్పద పనులకు పాల్పడ్డారు. ఒక అధికారి విషయంలో ఆయన అత్యుత్సాహాన్ని ప్రదర్శించారని ఆరోపణలు వినిపించాయి. దీనిపై అధిష్టానం ఆయన నుంచి వివరణ కోరినట్టు వార్తలు వినిపించాయి.. ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదు కానీ శ్రీనివాసరావ్ విషయంలో టిడిపి అధిష్టానం కాస్త మెత్తబడినట్టు సమాచారం.. మళ్లీ ఇన్ని రోజులకు శ్రీనివాసరావు వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. ఏకంగా వైసిపిలో కీలక నాయకుడిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిశారు. పైగా పెద్దిరెడ్డి మిధన్ రెడ్డి జైల్లో ఉండడం.. కూటమి ప్రభుత్వం రామచంద్ర రెడ్డి పై ఆగ్రహంగా ఉన్న ప్రస్తుత తరుణంలోనే కొలికపూడి శ్రీనివాసరావు ఆయనను కలవడం విశేషం.. అయితే టిడిపి అధిష్టానం ఆగ్రహంగా ఉన్న నేపథ్యంలో శ్రీనివాసరావు పార్టీ మారతారని చర్చ నడుస్తోంది. అందువల్లే రామచంద్ర రెడ్డి తో మంతనాలు జరుపుతున్నారని.. జగన్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఫ్యాన్ కండువా కప్పుకోవడం ఖాయమని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఇంతవరకు శ్రీనివాసరావు వర్గీయులు ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. కొద్దిరోజులుగా వారు మౌనంగానే ఉంటున్నారు. మరోవైపు శ్రీనివాసరావు స్థానికంగా ఉన్న టిడిపి క్యాడర్ కు దూరంగా ఉంటున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ప్రకారం చూసుకుంటే శ్రీనివాసరావు పార్టీ మారడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# 8 మంది మంత్రులకు చెక్

## సీనియర్లుకు అవకాశం


విజయవాడ, జూలై 24

మంత్రివర్గ విస్తరణ పైగత కొద్ది రోజులుగా అనేక రకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే తాజాగా మరింత ఎక్కువయ్యాయి. మంత్రివర్గ ప్రక్షాళన ఖాయమని తెలుస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు 13 నెలలు పూర్తవుతోంది. మంత్రుల పనితీరుపై ఎప్పటికప్పుడు మదింపు జరుగుతోంది. పలువురు మంత్రులను హెచ్చరిస్తూ సీఎం ఎప్పటికప్పుడు పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. అయినా సరే చాలామంది తీరులో మార్పు రావడం లేదు. ఈ తరుణంలో మంత్రివర్గ ప్రక్షాళనకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ఓటమి వర్గాల్లో మంత్రివర్గ విస్తరణ పై చర్చ సాగుతోంది. అయితే కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో మంత్రివర్గ విస్తరణ జరుగుతుందా? మరికొంత సమయం వేచి చూస్తారా? అన్న చర్చ కూడా సాగింది. అయితే ఏపీ మంత్రివర్గ ప్రక్షాళనకు సంబంధించి ముహూర్తం ఫిక్స్ చేసినట్లు ప్రచారం ప్రారంభం అయ్యింది.ప్రస్తుతం ఏపీ మంత్రివర్గంలో 24 మంది మంత్రులు ఉన్నారు. జనసేననుంచి ముగ్గురు, బిజెపి నుంచి ఒకరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. అయితే చాలామంది మంత్రుల విషయంలో సీఎం అసంతృప్తిగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. క్యాబినెట్లో మంత్రులుగా ఉన్న పదిమంది తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన వారే. అయితే వారి ఎంపిక సమయంలోనే కీలక సూచనలు చేశారు. అత్యవసరం అయితే మంత్రివర్గ విస్తరణ చేపడతామని.. ఆ సమయంలో పదవులు వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు సీఎం చంద్రబాబు. అందుకే ఇప్పుడు ఎనిమిది మంది మంత్రులకు ఉద్వాసన పలుకుతారని తాజాగా ప్రచారం ప్రారంభం అయ్యింది.మరోవైపు మెగా బ్రదర్ నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవడం తప్పనిసరి. ఈ విషయంలో పవన్ కళ్యాణ్ నిర్ణయమే ఫైనల్. మరోవైపు ఇప్పుడున్న మంత్రి పదవికి తోడు మరో పదవి బిజెపి కి కేటాయిస్తారని ప్రచారం సాగుతోంది. ఒకవైపు మిత్రపక్షాలకు ప్రాధాన్యం పెంచుతూ.. పార్టీలో సీనియర్లను క్యాబినెట్లోకి తీసుకోవాలని చంద్రబాబు కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఆగస్టు 15లోగా ప్రక్షాళన ఉంటుందని సమాచారం. అదే జరిగితే టిడిపిలో సీనియర్లు ఎవరెవరికి మంత్రి పదవులు దక్కుతాయి? బిజెపిలో ఛాన్స్ ఎవరికి అనే చర్చ ప్రారంభం అయింది.మరోవైపు ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజును( మంత్రివర్గంలోకి తీసుకుంటారని తెలుస్తోంది. అదే జరిగితే రఘురామ కృష్ణంరాజు స్థానంలో సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని డిప్యూటీ స్పీకర్ చేస్తారని సమాచారం. జనసేన నుంచి మంత్రిగా ఉన్న కందుల దుర్గేష్ ను తప్పించి కొణతాల రామకృష్ణకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. ఉత్తరాంధ్ర నుంచి ముగ్గురు మంత్రులను తప్పించడం ఖాయమని తెలుస్తోంది. అదే జరిగితే పల్లా శ్రీనివాస్, కొణతాల రామకృష్ణ, కళా వెంకట్రావుల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. గోదావరి జిల్లాలకు చెందిన వాసంశెట్టి సుభాష్ ను తప్పించే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం నెల్లూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిని తప్పించి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని క్యాబినెట్ లోకి తీసుకుంటారని సమాచారం.రాయలసీమ నుంచి సైతం చేర్పులు మార్పులు ఉండే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఓ మంత్రిని తప్పించి ఆ స్థానంలో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి సోదరుడు కిషోర్ కుమార్ రెడ్డికి ఛాన్స్ ఇస్తారని ప్రచారం సాగుతోంది. ఇక కృష్ణాజిల్లా నుంచి ఒక మంత్రిపై వేటు వేస్తారని తెలుస్తోంది. అయితే సామాజిక, ప్రాంతీయ సమీకరణలకు అనుగుణంగా తుది నిర్ణయాలు జరగనున్నాయి. అన్ని సమీకరణలను ప్రామాణికంగా తీసుకుని చేర్పులు మార్పులు ఉంటాయని సమాచారం. అయితే ఒకేసారి ఎనిమిది మంది మంత్రులను తప్పించడం పెను సంచలనమే.

# తిరుమలలో దర్శన కష్టాలు

తిరుమల, జూలై 24

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వేసవి సెలవుల అనంతరం కూడా అదే పరిస్థితి కనిపిస్తోంది. సోమవారం నాడు 77,481 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అందులో



30,612 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా రూ. 3.96 కోట్ల ఆదాయం సమకూరింది. ఆలయ ప్రాంగణంలోని అన్ని కంపార్ట్మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి 18 గంటల నుంచి 20 గంటల వరకు సమయం పట్టింది. కంపార్ట్మెంట్లు, క్యూలైన్లలో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అన్నప్రసాదం, అల్పాహారం, పాలు, మంచినీరు పంపిణీ చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించాలని టిటిడినిర్ణయించింది. ముఖ్యంగా టోకెన్ల జారీ ప్రక్రియను మరింత సులభతరం చేయాలని భావించింది. త్వరితగతిన శ్రీవారి దర్శన టికెట్లు దారి చేయడానికి వీలుగా తిరుమలలో కొత్తగా దర్శనం టికెట్ల కేంద్రం ఏర్పాటు చేసింది. దీని నిర్మాణం కోసం టీటీడీ 60 లక్షల రూపాయలను ఖర్చు చేసింది. తిరుమల అన్నమయ్య భవనం ఎదురుగా నూతన శ్రీవాణి దర్శన టికెట్ల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు దీనిని ప్రారంభించారు. భక్తుల కోసం ఈ కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పుకొచ్చారు.మరోవైపు తిరుపతిలో స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు ఉన్నవారికి.. సిఫారసు లేఖలతో గదులు ఇవ్వడం ఇకపై కుదరదు. టీటీడీ ఈ విధానాన్ని రద్దు చేసింది. ఈ స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లకు సంబంధించి భక్తులు తిరుపతిలోని విష్ణు నివాసం, శ్రీనివాసం, భూదేవి కాంప్లెక్స్ లలో పొందుతారు. వీరు నేరుగా దర్శనానికి వెళ్లాల్సి ఉంటుంది. అయితే చాలామంది సిఫారసు లేఖలతో గదులు పొందుతున్నారు. ఇది మిగతా భక్తులకు ఇబ్బందికరంగా మారుతోంది. అందుకే టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. తిరుమల శ్రీవారి దర్శనం కోసం 300 రూపాయల టికెట్లు ఉన్న సుదూర ప్రాంత భక్తులకు మాత్రమే సిఫారసు లేఖలపై గదులు ఇస్తారు. అయితే శ్రీవాణి టిక్కెట్లు పొందిన భక్తులు రెండు మూడు గదులు తీసుకుంటున్నారు అన్న ఫిర్యాదులు ఉన్నాయి. అందుకే ఇప్పుడు కుటుంబ సభ్యుల సంఖ్యను బట్టి మాత్రమే గదులు కేటాయించనున్నారు.

====================

# జిల్లాల పేర్లు మార్పుపై కేబినెట్ సబ్‌కమిటీ

విజయవాడ, జూలై 24,

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పేర్లు మార్పుపై కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు అయింది. సభ్యులుగా మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, అనిత, జనార్ధన్‌రెడ్డి, రామానాయుడు, నాదెండ్ల, సత్యకుమార్ ఉంటారు. ప్రజల విజ్ఞప్తులపై సమగ్ర అధ్యయనం చేసి కమిటీ నివేదిక సమర్పిస్తుంది. సబ్‌కమిటీ నివేదిక ఆధారంగా జిల్లాల మార్పుపై నిర్ణయం తీసుకుంది. ప్రాంతీయ హక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలని సబ్ కమిటీకి ప్రభుత్వం సూచించింది. జిల్లాలు, మండలాలు, గ్రామాల పేర్ల మార్పు , సరిహద్దుల సవరణలపై ప్రజల నుండి సూచనలు, విజ్ఞప్తులను కమిటీ సేకరిస్తుంది. ప్రజల అభిప్రాయాలను, చారిత్రక, సాంస్కృతిక, ప్రాంతీయ అంశాలను పరిగణనలోకి తీసుకొని సమగ్ర అధ్యయనం చేస్తుంది. అధ్యయనం ఆధారంగా సమగ్ర నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి కమిటీ సమర్పిస్తుంది. ప్రభుత్వం సూచించినట్లు, ప్రాంతీయ గుర్తింపు, సాంస్కృతిక విలువలు, చారిత్రక నేపథ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి సిఫారసులు చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో 2022లో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం 13 జిల్లాలను 26 జిల్లాలుగా పునర్విభజన చేసింది. ఈ జిల్లాల పేర్లు, సరిహద్దులు కొన్ని వివాదాస్పదంగా మారాయి. కొన్ని జిల్లాల పేర్లు, మండలాల సరిహద్దులపై స్థానికుల నుండి అభ్యంతరాలు, సూచనలు వచ్చాయి. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, పారదర్శకంగా, చారిత్రక మరియు సాంస్కృతిక ప్రాధాన్యతలకు అనుగుణంగా జిల్లాల పేర్లు, సరిహద్దులను మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజల నుండి సేకరించిన అభిప్రాయాలను పారదర్శకంగా పరిశీలించి, నిర్ణయాలు తీసుకోవాలని కమిటీకి సూచించారు. కమిటీ నిర్దిష్ట సమయంలో నివేదిక సమర్పించేలా చర్యలు తీసుకోనున్నారు. కమిటీ ప్రజల నుండి సేకరించిన సూచనలు, అధ్యయనాల ఆధారంగా నివేదిక సిద్ధం చేస్తుంది. ఈ నివేదిక ఆధారంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల పేర్ల మార్పు, సరిహద్దుల సవరణలపై తుది నిర్ణయం తీసుకుంటుంది. నిర్ణయం తీసుకునే ముందు, ప్రజల అభిప్రాయాలను విస్తృతంగా సేకరించడం, చర్చిస్తారు. ఈ చర్యను ప్రజాభిప్రాయాన్ని గౌరవించే దిశగా ఒక అడుగుగా భావిస్తున్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం... మహిళలకు వరం.

## ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి,

మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వరమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. భూపాలపల్లి బస్టాండ్ లో డిపో మేనేజర్ ఇందూ అధ్యక్షతన నిర్వహించిన మహాలక్ష్మి పథకం సంబురాల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేసిన మొట్టమొదటి పథకం మహాలక్ష్మి పథకమని ఎమ్మెల్యే అన్నారు. ఆర్టీసీ బస్సులల్లో ఇప్పటి వరకు మహిళలకు 200 కోట్ల జీరో టికెట్లు జారీ చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళల ఉచిత బస్సు ప్రయాణ విలువ రూ. 6700 కోట్లుగా నమోదైందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉచిత బస్సు పథకం కోసం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి నిధులు విడుదల చేస్తోందన్నారు. ఒక్క మన భూపాలపల్లి డిపోలోనే 1,44,72,000 మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఆర్టీసీకి మహాలక్ష్మి ఆదాయం రూ. 73,83,43,000 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. మహిళలకు ప్రయాణ భద్రత, ఆర్థిక భారం తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ఎంతో ప్రయోజనకరంగా మారిందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం తీసుకున్న ఈ సనోతోపేతమైన చొరవ వల్ల మహిళలు ఉచిత ప్రయాణం చేస్తూ చార్జీల డబ్బులు కుటుంబ అవసరాలకు ఉపయోగిస్తున్నారని, దీని వల్ల ఆర్థిక భారం తగ్గిందన్నారు. ఉచిత పప్రయాణం వల్ల అవసరమైన ప్రదేశాలకు ఒక్క.రూపాయి ఖర్చు లేకుండా ప్రయాణిస్తున్నారన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా తీసుకున్న కీలకమైన అడుగు అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ మహాలక్ష్మి బస్సుతో మీా ప్రయాణం ఆనందదాయకంగా ఉండాలని ఆకాంక్షించారు.

# నాగం.. రాజకీయ సన్యాసం

మహబూబ్ నగర్ జూలై 24,

నాగర్ కర్నూల్ జిల్లాలో సీనియర్ మోస్ట్ నాయకుడు నాగం జనార్ధనరెడ్డి. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీలో ఉన్నప్పుడు సీఎం పోస్టు మినహా అన్ని పదవులు అనుభవించిన దిగ్గజం. అలాంటాయన రాజకీయ ప్రస్థానానికి ఫుల్ స్టాప్ పెట్టడానికి డిసైడ్ అయ్యారంట. ఒకప్పుడు తిరుగులేని నాయకుడిగా వెలుగొందిన ఆయన.. తర్వాత పరిణామాలతో తీసుకున్న ఒక్క నిర్ణయంతో అధ:పాతళానికి వెళిపోయారు. నాటి నుండి ఎన్ని ప్రయత్నాలు చేసినా నాగంకు రాజకీయంగా ఏదీ కలిసి రాలేదు. ఇప్పుడు వైరాగ్యంతో రాజకీయాలకు రిటర్మెంట్ ప్రకటించాలని చూస్తున్నారంట.. తన స్థానంలో వారసుడ్ని తీసుకొచ్చేందుకు పొలిటికల్ కోచింగ్ మొదలుపెట్టారంట.. ఇంతకీ నాగం వారసుడు ఎవరు? నాగర్‌కర్నూల్ పేరు చెప్తే గుర్తుకొచ్చే నాగం జనార్ధన్‌రెడ్డి. నాగర్ కర్నూల్ నియోజకవర్గం అంటే నాగం అంటే.. నాగర్ కర్నూల్ అంటే నాగం అన్న రీతిలో, తెలుగుదేశం పార్టీ హయాంలో ఒక వెలుగు వెలిగారు నాగం జనార్ధనరెడ్డి. అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో నెంబరు టూగా ఉమ్మడి రాష్ట్రంలో గట్టిగానే చక్రం తిప్పారు ఆ సీనియర్ నాయకుడు. సుదీర్ఘకాలం పాటు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా పనిచేసి చరిత్ర ఆయన సొంతం. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఏడు సార్లు నాగం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడుమంత్రిగా పనిచేసిన నాగం జనార్ధన్ రెడ్డి నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో పట్టు సాదించారు.



చంద్రబాబుతో విభేదించి టీడీపీకి రాజీనామా. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా క్యాంపస్లో తనపై దాడి తర్వాత తెలంగాణా కోసం టిడిపి అధినేతతో విభేదించి పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తన రాజీనామా ఆమోదింప చేసుకోవడం కోసం అసెంబ్లీలో అప్పట్లో ఆయన చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. ఆ క్రమంలో తెలంగాణా నగారా స్థాపించి తెలంగాణా కోసం బలిదానాలు వద్దు కొట్లాడి తెచ్చుకుందామంటూ భరోసా యాత్ర నిర్వహించారు. తిరిగి నాగర్ కర్నూల్ ఉప ఎన్నికల్లో స్వతంత్రుడిగా పోటీ చేసి గెలుపొందారు. తర్వాత తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం బీజేపీలో చేరారు. బీజేపీ ఆయనకు సముచిత ప్రాధాన్యత కల్పించింది. నాగంతో పాటు కుమారుడికి టికెట్ ఇచ్చిన బీజేపీ. నాగం జనార్ధనరెడ్డికి 2014 ఎన్నికల్లో మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్ కేటాయించిన బీజేపీ ఆయన కుమారుడు నాగం శశిధర్‌రెడ్డికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించింది. అయితే ఆ ఎన్నికల్లో తండ్రి కొడుకులు ఇద్దరు పరాజయం పాలవ్వడంతో రాజకీయంగా ఆయన పతనం ప్రారంభమైందన్న అభిప్రాయం ఉంది. అయితే తర్వాత బీజేపీలో ఇమడలేక 2018 ఎన్నికల నాటికి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగం జనార్దన్‌రెడ్డి 2022 డిసెంబరు 10న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా నియమితురాలయ్యారు. నాగం జనార్ధన్ రెడ్డి 2023 ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ టికెట్ ఆశించగా, కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ నిరాకరించడంతో ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి అక్టోబరు 31న తెలంగాణ భవన్‌లో కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తన స్థానంలో కుమారుడ్ని తీసుకురావడానికి నాగం సన్నాహాలు. వరుసగా తగులుతున్న ఎదురుదెబ్బలతో నాగం జనార్ధనరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పి తన కుమారుడిని తన ప్లేస్‌లోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారంట.. నాగం వారసుడు శశిధర్‌రెడ్డి ఇప్పటికే ఎమ్మెల్యేగా ఒకసారి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. దాంతో డైరెక్ట్ ఎమ్మెల్యేగా కాకుండా లోకల్ లెవెల్ లో కుమారుడు పట్టు సాధిస్తే ఎమ్మెల్యేగా గెలవడం సునాయాసంగా అయితుందని నాగం భావిస్తున్నారంట. ఈసారి జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా నాగం శశిధర్ రెడ్డిని రంగాల్లోకి దింపేందుకు గ్రౌండ్ లెవెల్ లో సెట్ చేస్తున్నారట నాగం.. కౌన్సిలర్ గా గెలుపొందితే మున్సిపల్ చైర్మన్‌గా తన కుమారుని కూర్చోబెట్టడం ఈజీ అవుతుందని లెక్కలు వేసుకుంటున్నారంట.. నాగర్ కర్నూల్ మున్సిపల్ పీఠం చేజిక్కించుకోవడానికే ఈసారి గులాబీ పార్టీ తరపున మున్సిపల్ ఎలక్షన్స్ భారం అంతా నాగం జనార్ధన్ రెడ్డే చూసుకుంటున్నారంట. మర్రి జనార్ధన్‌రెడ్డితో అండర్ స్టాండింగ్‌కు వచ్చిన నాగం. గత అసెంబ్లీ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పోటీ చేశారు.. ఆయన స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు.. అనంతరం నియోజకవర్గంలో పర్యటనలు, పార్టీ కార్యక్రమాలకు ఆయన దూరంగా ఉంటున్నారు.. వచ్చే ఎమ్మెల్యే ఎన్నికల వరకు తన వ్యాపారాలపై దృష్టి పెట్టాలని ఫిక్స్ అయ్యారంట.. ఆ క్రమంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున అభ్యర్థులను దింపేందుకు నాగం ,మర్రి ఇద్దరు ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చారంటున్నారు. నాగర్ కర్నూల్ లో ఉన్న 24 వార్డులో సగం టికెట్ల మర్రి జనార్ధన్ రెడ్డి అనుచరులకు , సగం నాగం జనార్ధన్ రెడ్డి అనుచరులకు ఇచ్చేలా అగ్రిమెంట్ కుదుర్చుకున్నారం

# రాజాసింగ్ రిటర్న్

హైదరాబాద్ జూలై 24,



గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాపై పార్టీ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలిసింది. ఇందుకు కారణం రాజాసింగ్ కూడా కూడా వెనక్కుతగ్గడమే కారణమని సమాచారం. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. దీంతో పార్టీ కేంద్ర నాయకత్వం ఈ నెల 11వ తేదీన రాజీనామాను ఆమోదిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే తర్వాత రాజాసింగ్ మాత్రం తాను ఏ పార్టీలో చేరనని, తాను మోదీ, అమిత్ షాలకు వీర విధేయుడినని ప్రకటించుకున్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయమన్నా తాను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని రాజాసింగ్ తెలిపారు. అదే సమయంలో గోషామహల్ బీజేపీకి అడ్డా అని, ఇక్కడ ఎవరు పోటీ చేసినా విజయం ఖాయమని ఆయన అన్నారు. మరొక వైపు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించిన నాయకత్వం ఆయన ఎమ్మెల్యే పదవి విషయంలో మాత్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. సహజంగా పార్టీకి రాజీనామా ఆమోదించిన తర్వాత పార్టీ నాయకత్వం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కు ఈ విషయాన్ని తెలియజేయాల్సి ఉంటుంది. పార్టీ బీఫారం పై పోటీ చేసి గెలుపొందిన రాజాసింగ్ ను స్పీకర్ ఎమ్మెల్యేగా అనర్హత వేటు వేసే అవకాశముంటుంది. కానీ బీజేపీ నాయకత్వం మాత్రం రాజీనామాను ఆమోదించి దాదాపు పన్నెండు రోజులవుతున్నా స్పీకర్ కు లేఖ రాయకపోవడంతో తిరిగి రాజీనామాపై ఆలోచన చేస్తుందని చెబుతున్నారు. రాజాసింగ్ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు పక్కా హిందుత్వ వాదిగా ముద్రపడటంతో ఆయనను బయటకు పంపించే ప్రయత్నాన్ని విరమించకుందని చెబుతున్నారు.దీనికి తోడు రాజాసింగ్ కూడా బీజేపీ తన రాజీనామా ఆమోదించిన తర్వాత చాలా తగ్గినట్లు కనిపిస్తుంది. రాజీనామా ఆమోదించిన తర్వాత ఎలాంటి పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు చేయకపోవడంతో పాటు తాను మోదీ, షాలకు విధేయుడినని ప్రకటించుకోవడం కూడా మళ్లీ బీజేపీలో కొనసాగేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు అర్థమవుతుంది. దీనికి తోడు తాజాగా నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ చేసిన కామెంట్స్ కూడా ఇందుకు ఊతమిస్తున్నాయి.రాజా భాయ్ ఎక్కడున్నా గౌరవిస్తామని అరవింద్ అన్నారు. ఆయన సస్పెండ్ కాలేదు పార్టీకి రాజీనామా మాత్రమే చేశారన్న అరవింద్, పార్టీ సభ్యత్వం కోసం మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వం తీసుకోవచ్చని కూడా తెలిపారు. కొన్ని విషయాల్లో మనస్తాపం చెంది రాజా భాయ్ రాజీనామా చేశారని ధర్మపురి అరవింద్ అనడం కూడా రాజాభాయ్ రిటర్న్ అవుతారన్న టాక్ వినిపిస్తుంది.

# మేడారంలో ఏం జరుగుతోంది...

వరంగల్, జూలై 24,

సరిగ్గా ఏడాది క్రితం తెలంగాణ రాష్ట్రంలోని మేడారంలో ప్రకృతి ఒక్కసారిగా పడక విప్పింది. మేడారంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో హోరుమని గాలులు వచ్చాయి. చూస్తుండగానే వందలాది వృక్షాలు నేలకు కూలిపోయాయి. వర్షాలు విపరీతంగా కురిసాయి. తద్వారా మేడారం పరిసర ప్రాంతాలన్నీ ధ్వంసం అయ్యాయి. ఈ వర్షాన్ని, హోరుగాలిని మర్చిపోకముందే భూకంపం వచ్చింది. భూకంపం తాకిడికి మేడారం సమ్మక్క, సారక్క గద్దెలు ఊగిపోయాయి. ప్రాణ నష్టం చోటు చేసుకోకపోయినాప్పటికీ.. ఆస్తి నష్టం సంభవించకపోయినప్పటికీ భూకంపం మాత్రం ప్రజలను భయకంపితులను చేసింది.మేడారం సంఘటన యాదృచ్ఛికంగా జరిగిందా.. ఇంకా ఏదైనా దాని వెనక ఉందా.. అనే ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లభించలేదు. మేడారం ఘటన అలా ఉండగానే ఈ సంవత్సరం వర్షాకాలంలో ఇప్పటివరకు దేశంలో అలాంటి ఘటనలు కొన్ని ప్రాంతాలలో చోటుచేసుకున్నాయి. గడచిన నాలుగు నెలల్లో మనదేశంలో పలు ప్రాంతాలలో ప్రకృతి ఒకసారిగా తన ఉగ్రరూపాన్ని చూపించింది.. బీభత్సమైన గాలులు.. అదే స్థాయి వర్షాలతో ఆ ప్రాంతాలను అతాలకు తలం చేసింది. దాదాపు ఏప్రిల్ ఒకటి నుంచి జూలై 16 వరకు దేశంలో పలు ప్రాంతాలలో చోటుచేసుకున్న భారీ వర్షాల వల్ల ఏకంగా 1297 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.ప్రకృతి విపత్తుల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా 258 మంది చనిపోయారు. హిమాచల్ ప్రదేశ్ లో 171 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.. మధ్యప్రదేశ్లో 148 మంది, బీహార్ రాష్ట్రంలో 101 మరణాలు చోటుచేసుకున్నాయి.. ఇక పశువులయితే దాదాపు 51 699



చనిపోయాయి.. 92,663 గృహాలు దెబ్బతిన్నాయి. దాదాపు 154, 394 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది. ప్రకృతి విపత్తులు చోటుచేసుకున్న ప్రాంతాలలో అటవీ విధ్వంసం ఇష్టారాజ్యంగా సాగిపోతోంది. రోడ్లు, ప్రాజెక్టులు, ఇలా రకరకాల వాటి పేరుతో ఆ ప్రాంతాలలో ఉన్న అడవులను ధ్వంసం చేస్తున్నారు.. దీంతో జీవవైవిధ్యం క్రమంగా అదుపుతప్పుతోంది. దీంతో ఆ ప్రాంతాలలో ప్రకృతి విపత్తులు వరుసగా చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రాంతాలలో వర్షాలు, భీకరమైన గాలులు మాత్రమే కాదు భూకంపాలు కూడా వచ్చే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.." ఈ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. గతంలో ఇక్కడ పచ్చటి అడువులు ఉండేవి. ఇప్పుడు అవి మాయమయ్యాయి. జంతువులు కూడా కాలగర్భంలో కలిసిపోయాయి. దీంతో బయోడైవర్సటీ మొత్తం సర్వనాశనమైంది. అందువల్లే ఈ ప్రాంతాలు ప్రకృతి నుంచి తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నాయి.. ఈ స్థాయిలో నష్టం జరుగుతోంది అంటే.. భవిష్యత్తు ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు అని" పర్యావరణాన్ని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సిటీలో ట్రాఫిక్..కష్టాలు కిలోమీటరకు అరగంట సమయం

హైదరాబాద్, జూలై 24,

తెలంగాణలో గత నాలుగు, ఐదు రోజుల నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ లో వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో నగర వాసులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైకి భారీగా వరద నీరు ప్రవహిస్తుండడంతో బయట అడుగుపెట్టేందుకు జనాలు అవస్థలు పడుతున్నారు. సాయంత్రం కాగానే వర్షం దంచికొడుతుండడంతో ఉద్యోగులు ఇంటికి వెళ్లేందుకు పెద్ద సాహసమే చేయాల్సి వస్తుంది. ఓవైపు వర్షం.. మరోవైపు ట్రాపిక్ తో భాగ్యనగర వాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి ఉప్పల్, బేగంపేట, సికింద్రాబాద్, మెట్టుగూడ, పంజాగుట్ట, ముషీరాబాద్, తదితర ప్రాంతాల్లో రోడ్లపైకి భారీ వరద నీరు చేరుకుంది. ఈ రోజు కూడా బేగంపేట, ప్యారడైజ్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. సికింద్రాబాద్ ప్యాట్నీ నుంచి పంజాగుట్ట వరకు వెళ్లే ఫై ఓవర్ల మీద భారీ ట్రాఫిక్ ఏర్పడింది.. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా.. ట్రాఫిక్ ముందుకు కదలడం లేదు. ట్రాఫిక్ లో అంబులెన్సులు కూడా చిక్కుకుపోయాయి. దీంతో.. ట్రాఫిక్ ను క్లియర్ చేసేందుకు పోలీసులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఇలా నగరంలో చాలా చోట్ల ట్రాఫిక్ సమస్య తలెత్తంది. సికింద్రాబాద్ నుంచి జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ వరకు భారీ ట్రాఫిక్ ఏర్పడింది. వర్ష కారణంగా రోడ్లపైకి వచ్చిన వరద నీరుతో ఈ సమస్య ఏర్పడుతోంది. కిలో మీటర్ ప్రయాణం చేసేందుకు అరగంట సమయం పడుతుందంటే.. ట్రాఫిక్ సమస్య ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఐదు కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే గంట నుంచి గంటన్నరకు పైగా సమయం పడుతోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు భారీ వర్షం, మరో వైపు ట్రాఫిక్ జామ్ తో భాగ్యనగర ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. పోలీస్ అధికారులు ట్రాఫిక్ జామ్ ను క్లియర్ చేసి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు వేడుకుంటున్నారు.

# 20,23,326 లక్షల రూపాయల విలువైన చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

బద్వేలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలను సీఎం ఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నారు తెలుగుదేశం పార్టీ, బద్వేల్ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ గారు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎం రిలీఫ్ ఫండ్) నుంచి 20,22,326 లక్షల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు స్వచ్ఛందంగా అందజేశారు.కార్యక్రమంలో విజయమ్మ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందిచి సహకాలంలో ఆశ్రయ, విద్య, వైద్యం, వృద్ధాప్య ఆసక్తులు వంటి అత్యవసర జీవోపాధిలను ఎదుర్కొనే పరిస్థతల్లో ఉన్న సామాన్య కుటుంబాలకు ఊరట కల్పిస్తుందన్నారు.

# హస్తినకు చేరిన ఈటెల, బండి పంచాయితీ



హైదరాబాద్, జూలై 24,

ఇద్దరు బీజేపీ నేతల పంచాయితీ చివరకు ఢిల్లీ పెద్దల వద్దకు చేరింది. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ హుజురాబాద్ పర్యటనలో భాగంగా చేసిన కామెంట్స్ ఈటల వర్గాన్ని మనస్తాపానికి గురిచేయడం. అక్కడి బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ రాజీనామా చేయడం. ఈటల వర్గం లోని నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్ శామీర్పేటలో ఈటల నివాసంలో ఆయన్ను కలవడం, వారి బాధలను వ్యక్తం చేయడంతోపాటు బండి తో పాటు హుజురాబాద్ బీజేపీ నాయకుడు కృష్ణారెడ్డిపై ఆరోపణలు చేస్తూ ప్రసంగించడంతో పాటు, ఎంపీ బండి, ప్రస్తుత హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మధ్య సయోధ్య కుదిరిందని, ఈటలను పార్టీ నుంచి బయటికి పంపిస్తా అని ఇద్దరు మాట్లాడుకుంటున్నారని, సోషల్ మీడియాలో ఈటలపై దారుణంగా ట్రోల్ చేస్తున్నారని ఒక్కరొక్కరు తమకు తోచిన విధంగా ఆయన ముందు మాట్లాడారు. అలాగే కొంతమంది బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు వారి పరిస్తితి, బీజేపీ లో చేరిన తర్వాత ఉన్న పరిస్థితి నీ భేరిజువేసుకొని మాట్లాడం గమనార్హం. అందరి ప్రసంగాల్ అనంతరం మాట్లాడిన ఈటల పరోక్షంగా ఒక వ్యక్తిని ఉద్దేశించి వాడివేడి గా విరుచుకుపడ్డారు. అయితే ఆయన మాట్లాడిన మాటల్లో కొన్ని వైరల్ కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఎపిసోడ్ సంచలనం సృష్టించింది.ఈ ఎపిసోడ్ పై ఎంత రాద్ధాంతం జరుగుతున్నా ఆ విషయంపై ఎవరు కామెంట్ చేయొద్దని బండి తన అనుచర వర్గానికి సూచించినట్లు కూడా వార్తలు వచ్చాయి. అంటే పార్టీ పెద్దలు ఈ విషయంపై దృష్టిసారించారని, ఒకవేళ తమవైపు నుంచి తప్పుగా మాట్లాడితే ఇబ్బంది అవుతుందని ముందే గ్రహించిన ఆయన అందుకు అనుగుణంగా త పార్టీ నాయకులను ముందే హెచ్చరించినట్లు భావిస్తున్నారు. అయితేబండి వర్గంతో పాటు రాష్ట్రంలో బీజేపీ ఎంపీలు, నేతలు సైతం ఈ టాపిక్ పై మాట్లాడేందుకు నిరాకరించడంతో పార్టీ అధిష్టానం వారికి స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.బీజేపీ ఎంపీ విశ్వేశ్వర రెడ్డి బీజేపీ ఎంపీలతో కలిసి తన నివాసంలో విందు ఏర్పాటు చేసిన సందర్భంగా వారు మాట్లాడుకున్న విషయాల్లో బండి, ఈటల వ్యవహారం చర్చకు రాలేదని, ఆ విషయం తన పరిధిలో లేదని మీడియాకు చెప్పడం, ఆ విషయంపై పెదవి విప్పేందుకు కూడా అయిష్టత వ్యక్తం చేయడం గమనార్హం. అయితే ఈ విందుకు కేంద్ర మంత్రులిద్దరూ బండి సంజయ్, కిషన్ రెడ్డి హాజరు కాలేదు. అది కూడా మీడియాలో చర్చకు దారితీసింది.అయితే ఈటల, బండి వ్యవహరిస్తున్న తీరుపై ఆరోపణలు చేస్తూ ఇరువురు నేతలు అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు కూడా మీడియాలో కథనాలు వినిపిస్తున్నాయి. అయితే ఈటల తన అనుచర గనంతో మాట్లాడినప్పుడు అధిష్టానం దృష్టికి తీసుకెళతానని వ్యాఖ్యానించడం తో ఈ వాదనకు బలం చేకూరింది. అయితే వీరిద్దరు అధిష్టానానికి ఏ అంశాలపై ఫిర్యాదు చేశారో ఇదమిత్థంగా తెలియకపోయినా, కొంతమంది విశ్లేషకులు ఆ ఫిర్యాదులను తాము చదివినట్లు, తమకు విశ్వసనీయ సమాచారం ఉందని చెప్పడం విశేషం. పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం, అసంతృప్తిని వ్యక్తం చేయడం లాంటి విషయాలన్ని బయటికి పొక్కకుండా జాగ్రత్త పడుతారు. ఆ విషయాలు బయటికి వస్తే పార్టీ ఇమేజ్ మరింత దెబ్బతింటుందని అందుకే ఈ విషయాల్లో జాగ్రత్తగా ఉంటారు. మీడియాకు లీక్ లు ఇవ్వడం కూడా బీజేపీ లో వ్యూహాత్మకమే. పార్టీ అధిష్టానం ఈ విషయంలో చాలా సీరియస్ గా నిర్ణయాలు తీసుకుంటుంది. అవసరమైన పక్షంలో ఎంతటి వారినైనా పార్టీ బయటికి పంపించేందుకు వెనుకాడరు. అయితే వీరిరువురి అభిప్రాయాలు తీసుకోవడంతో పాటు, రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నివేదిక తీసుకొని చర్చించిన పిదప అధిష్టానం నిర్ణయం ఉంటుంది. ఇద్దరు ముఖ్య నేతల మధ్య ఏమైనా పొరపొచ్చాలున్నా, అధిష్టానం మాత్రమే వారిద్దరి మధ్య సయోధ్య కుదుర్చేందుకు పూనుకుంటుంది. పార్టీలో వేరే నాయకులు ఈ విషయంపై మాట్లాడితే పార్టీ సహించదనే విషయం తెలిసిందే. అయితే అధిష్టానం ఎప్పుడూ, ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఆశ్చర్యం లేదు. స్తానిక సంస్థల ఎన్నికలో పార్టీ కార్యకర్తలను గెలిపించుకునే ఈ సమయంలో గొడవ పడడం విషయంలో పార్టీ సీరియస్ గా స్పందించ కన్నా, సంయమనంతో వ్యవహరించాలని, అందరిని కాపుకుపోవాలని మాత్రమే సూచిస్తారని అభిప్రాయం వ్యక్తమవుతుంది.బీజేపీ లో జరుగుతున్న అంతర్యుద్ధం మధ్య బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తలదూర్చారు.ఈ ఎపిసోడ్ ను తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ఆయన ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. శామీర్ పేటలో ఈటల మాట్లాడిన మాటలను కోడ్ చేస్తూ కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో ఈటల ను విమర్శించడం, ఈటల వెంట ఉన్న వారిపై సానుభూతి ప్రదర్శిస్తూ వారిని తిరిగి బిఆర్ఎస్ లో చేరాలని, వారి కోసం పార్టీ ద్వారాలు ఎప్పుడూ తెరుకునే ఉంటాయని స్పందించడంతో మరో కొత్త ఎపిసోడ్ కు తెరలేపారు. ఈటల సమావేశంలో కొంతమంది నాయకులు బిఆర్ఎస్ ను అక్కున చేర్చుకుంటూ మాట్లాడడం, ఆ పార్టీలో ఉన్నప్పుడే తమకు మంచిగా ఉండేదని మాట్లాడడం కూడా కారణం కావచ్చు. అయితే ప్రస్తుతం కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తిప్పికొట్టేందుకు ఈటల వర్గంలో ఒక్కరు ముందుకు రాకపోవడంపై కూడా అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఈ సమయంలో ఏ పరిణామాలకు దారితీస్తుందో వేచిచూడాల్సిందే.

భారత శక్తి

శుక్రవారం, 25 జూలై 2025

## విద్య, వైద్యం ,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం :మంత్రి దామోదర రాజనర్సింహ



సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, జూలై 24: స్వయం సహాయక సంఘం మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. పుల్కల్ మండలం సింగూరు చౌరస్తాలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన అందోల్ నియోజకవర్గం మహిళా శక్తి సంబరాలకు టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం మహిళలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్న మహిళలకు నూతన వ్యాపార అవకాశాలను కల్పిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపులు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పెట్రోల్ పంపు విజయవంతంగా నడుస్తున్నట్లు ప్రతిరోజు ఐదు నుండి ఆరు లక్షల టర్నోవర్ సాధించడంతోపాటు 16 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ పెట్రోల్ పంపు ద్వారా వివిధ రకాలుగా ఉపాధి పొందుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారిగా మహిళా క్యాబ్ డ్రైవర్లుగా 50 మంది మహిళలకు శిక్షణ కార్యక్రమం జిల్లాలో పూర్తి చేసినట్లు తెలిపారు వీరందరికీ త్వరలో రాయితీపై కార్లు ఇప్పించేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వీటితోపాటు వ్యవసాయ రంగంలో పురుగుమందుల పిచికారి కోసం డ్రోన్ వినియోగంపై స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు . డ్రోన్ కొనుగోలు కోసం రూ.8 లక్షల వరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు రాయతీరుణం అందజేసి రోడ్లు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా అందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం విడుదల చేసిన రాయితీ రుణాల చెక్కులను మంత్రి అందజేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా గడిచిన సంవత్సర కాలంలో 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం ద్వారా రూ .6680 కోట్ల రూపాయల లబ్ధి పొందినట్లు మంత్రి తెలిపారు. విద్య, వైద్యం ,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు .ఈ సందర్భంగా బ్యాంక్ లింకేజీ రుణాలు ?53.92 కోట్లు (516 సంఘాలకు),వడ్డీ లేని రుణాలు: ?10.38 కోట్లు (4538 సంఘాలకు),భీమా పరిహారాలు: ?51.30 లక్షలు (మొత్తం 32 సభ్యులకు),మొత్తం ఆస్తుల విలువ: ?64.81 కోట్లు చెక్కులు అందజేశారు. అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డిఆర్డిఓ జ్యోతి , ఆర్ డి ఓ పాండు , ప్రజాప్రతినిధులు ,ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాల చెందిన మండల మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కుల పంపిణీ చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే







9th Phase CMRF & Kalyana Laxmi, Shadi Mubharak Abstract

| S.No | Mandal Name | NO of Checks | Kalayana Laxmi |
| --- | --- | --- | --- |
| 1 | [illegible] | [illegible] | [illegible] |
| 2 | [illegible] | [illegible] | [illegible] |
| 3 | [illegible] | [illegible] | [illegible] |
| 4 | [illegible] | [illegible] | [illegible] |
| 5 | Kamareddy Town | [illegible] | [illegible] |
| 6 | Kamareddy Rural | [illegible] | |
| 7 | [illegible] | [illegible] | [illegible] |
| 8 | [illegible] | [illegible] | [illegible] |
| 9 | [illegible] | [illegible] | [illegible] |
| 10 | Other | 4 | |
| | TOTAL | [illegible] | [illegible] |

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 24: కామారెడ్డి మండలం కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్, ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి (సిఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి చెక్కుల పంపిణీ చేసారు.

# ప్రభుత్వ కార్యక్రమాలను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### -రాంప్ కార్యక్రమంపై దృష్టి సారించాలి

### -పి4 అమలు పటిష్టంగా జరగాలి





కడప, జూలై 24(భారత శక్తి) : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను.. జిల్లాలో పారదర్శకంగా అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని జిల్లా.కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో జిల్లాలో రాంప్ కార్యక్రమం, పి4, సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ కార్యక్రమాల అమలు నిర్వహణపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. %మీావీజు% లను ఆర్థికంగా బలోపేతం చేసి పారిశ్రామికంగా జిల్లాను అభివూది చేయడం కోసం రాంప్ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంలో భాగంగా జిల్లాలో ఇప్పటికే బంగారు కుటుంబాలను ప్రాథమికంగా సర్వే, గ్రామసభలు ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. రాంప్ కార్యక్రమంలో భాగంగా.. రాష్ట్రంలో %మీావీజు% ల పనితీరును పెంచడం మరియు వేగవంతం చేయడం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. సూక్ష్మ, చిన్న మధ్య తరహా ఎంటర్ ప్రెన్యూర్లను సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందుకోసం ప్రపంచ బ్యాంక్ కూడా ప్రభుత్వ రంగానికి ఆర్థిక మద్దతునిస్తోందన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఉద్యం వర్క్‌షాప్‌లను నిర్వహించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టాలన్నారు. అందుకు గాను అన్ని మండలాల్లో %మీావీజు% సర్వే చేపట్టడం జరుగుతోందన్నారు. అందుకు అవసరమైన ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (%జుూణూ%), ఎంపానెల్మెంట్ ఆఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ సర్వీస్ (%దీణూ%) ప్రొవైడర్లను భాగస్వామ్యం చేయడం జరుగుతోందన్నారు. పి4 ఫౌండేషన్ అమలులో భాగంగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలు మేరకు జిల్లాలో ఇప్పటికే జిల్లాలో 78 వేల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, దాదాపు 10 వేల మందిని ఎంపిక చేసిన మార్గదర్శుల ద్వారా అడాప్ట్ చేసుకోవడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర జీరో ప్రావర్టీ - పి 4 (పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్ట్ నర్ షిప్) ద్వారా ఎంపిక చేసిన బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పునః పరిశీలన చేసి, మార్పులు చేర్పులతో తుది జాబితాను తయారు చేయడం జరుగుతోందన్నారు. దీనికోసం సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామాలు, వార్డుల్లో జులై 17 నుండి ఆగస్టు 5 లోపల గ్రామసభలను నిర్వహించి తుది జాబితాను తయారు చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 10 నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. బంగారు కుటుంబాలను ఆర్థికంగానే కాకుండా చదువు, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాల పరంగా అభివృద్ధి చేసేందుకు మార్గదర్శులు తోడ్పాటును అందిస్తారని తెలిపారు. సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ ఏర్పాటుకు.. సంబంధించి రాష్ట్రానికే ఆదర్శంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ మెయిన్ స్కూలులో పైలెట్ ప్రాజెక్టుగా.. సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కిచెన్ హాలు నుండి ఈ విద్య సంవత్సరం ప్రారంభం నుండే.. పలు పాఠశాలలకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం సరఫరా జరుగుతోందన్నారు. ప్రతి మండలంలోను ఇలాంటి ఒకే సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మండలంలో అధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాలలో స్మార్ట్ కిచెన్ ఏర్పాటు చేసేందుకు అక్కడి సదుపాయాలను, అనుకూలతలను పరిశీలించి మండలానికి ఒక స్మార్ట్ కిచెన్ లను ఏర్పాటు చేయాలన్నారు. మండల ప్రత్యేకధికారులు, ఎపిడివోలు ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి అదనంగా మండలంలో మరొక స్మార్ట్ కిచెన్ ను కూడా ఏర్పాటు చేయవచ్చన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా అన్ని మండలాల్లో కిచెన్ ఏర్పాటు, ఫుడ్ సరఫరా సమయం, శుచీ శుభ్రత కు తప్పక పాటించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేలు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చిన్నయ్య, చంద్రమోహన్, సీపీవో హాజరతయ్య, డిఆర్డీఏ, డ్వామా పీడీ ఆది శేషారెడ్డి, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, డిపిఓ ఏవో ఖాదర్ బాషా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### సింగూర్ ప్రాజెక్టును సందర్శించి, అక్కడ భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, జూలై 24:గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా సింగూర్ ప్రాజెక్టు కు వచ్చే ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో, ప్రస్తుత నీటి మట్టం వివరాలు, ప్రమాద కారణాల దృష్ట్యా భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు.కుండపోతలా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని అన్నారు.

ప్రమాద కారణాల దృష్ట్యా ప్రజలెవ్వరూ లోతట్టు ప్రాంతాలను, జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు. జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. యస్.హెచ్.ఒ. లు ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సమర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించవలసిందిగా సూచించారు. భారీ వర్షాల దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలు సూచించారు.

అందులోఅత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు. ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదు.రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి.విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు.

నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు. వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, ప్రవహించే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు.పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రక్కన నివాసం ఉండరాదని సూచించారు.ఈ సందర్భనలో ఇరిగేషన్ ఎఇ , పుల్కల్ ఎస్ఐ విశ్వజన్ తదితరులు ఉన్నారు.

# మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దు



ములుగు జిల్లా ప్రతినిధి, జూలై 25 (భారత శక్తి) : ములుగు జిల్లాలో భారి నుండి అతి భారి వర్షపాతం నమోదు అయినందున గోదావరి పరివాహక ప్రాంతంలోని వరదల ఉధృతి ఉన్నందున జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మత్స్యకారులు ఎవరు గోదావరి లో చేపల వేటకు వేల్లకూడదని మత్స్యకారుల శాఖ జిల్లా అధికారి సల్మాన్ రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వుల నెం:186 /పశు సంవర్ధక శాఖ , మత్స్యశాఖ తేది :25/11/1995 ప్రకారము జూలై , ఆగష్టు మాసములలో చేపల వేట నిషిద్ధము. ఈ రెండు నెలలు చేపలు గ్రుడ్లు పెట్టి పిల్లలు చేయు తరుణమిది, చేపలు వేటాడుట సమయం కాదు. కాగా ములుగు జిల్లా లోని మత్స్య సహకార సంఘ అధ్యక్షులు, సంఘ సభ్యులకు జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా మత్స్యకారులు ఎవరు జలాశయాలు, చెరువులు, కుంటలు, వాగులలో చేపల వేటకు, ఈతకు వేల్ల కూడదని తెలిపారు. మత్స్యకారుల సంఘం పరిదిలోని ఉన్న చెరువులు మత్తడి పోయుచున్నపుడు మత్తడి పోయు ప్రాంతములో ఎటువంటి సిమెంటు దిమ్మెలు, ఇనుప జాలీలు , కర్రలు, వలలు పెట్టకూడదు. వీటిని ఏర్పరచడం వలన చెరువు కట్టలు, తెగిపోయే ప్రమాదము జరుగుతుంది. మత్స్యపారిశ్రామిక సహకార సంఘం వారు, మత్స్యకారులు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# హలో మాదిగ.. నేడు

### ఛలో గోదావరిఖని.!

### -కొత్తగూడెం రిజియన్ ఇంచార్జీ కాజీపేట కృష్ణ



మణుగూరు, జూలై 24 (భారతశక్తి): ఈ నెల 25న గోదావరిఖనిలోని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, పద్మ శ్రీ అవార్డు గ్రహీత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ కి సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం జరుగుతుందని, పెద్ద ఎత్తున మాదిగ అనుబంధ సంఘాల నేతలు తరలి రావాలని కొత్తగూడెం రిజియన్ ఇంచార్జ్ కాజీపేట కృష్ణ బుధవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మ శ్రీ అవార్డు గ్రహీత దళితుల ఆరాధ్యదైవం మైన మంద కృష్ణ మాదిగ రెండు దశాబ్దాల క్రితమే సింగరేణిలో పర్యటించి మాదిగ ఎంప్లాయిస్ ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించారని పేర్కొన్నారు. సింగరేణిలో కూడా మాదిగ ఎంప్లాయిస్ స్థాపనకు మంద కృష్ణ ఆదేశానుసారమే అసోసియేషన్ స్థాపించడం జరిగిందని తెలిపారు. మాదిగ ఉద్యోగులకు సింగరేణిలో కొండంత అండగా నిలిచి నేనున్నానంటూ బెల్లంపల్లి నుండి కొత్తగూడెం వరకు భరోసా యాత్రను సాగించిన మాన్యులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా భారీ సన్మాన సభ ఈ నెల 25న సాయంత్రం 4 గంటలకు ఆర్కే గార్డెన్స్ లో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చొప్పదండి దుర్గప్రసాద్, అధ్యక్షులు బొంకూరి మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని కొత్తగూడెం రీజియన్ ఇంచార్జ్ కాజీపేట కృష్ణ వెల్లడించారు. ఈ భారీ సన్మాన బహిరంగ సభ కు మాదిగ అనుబంధ సంఘాల నాయకులు, మాదిగ సింగరేణి ఎంప్లాయిస్, పదవి విరమణ పొందిన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నేరాల నివారణకు క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలి. ప్రజలకు అందుబాటులో ఉండాలి: జిల్లా ఎస్పీ నరసింహ.

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారతశక్తి) జూలై24:సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ పోలీసు అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీసు అధికారులు నేరాల నివారణలో సమిష్టిగా పని చేయాలని,క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలని ఆదేశించారు.సమీక్షలో భాగంగా నేరాల నమోదు,పెండింగ్ కేసులు,కోర్టు మానిటరింగ్,శిక్షలు అమలు,డయల్ 100 కాల్స్,సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూ ఆర్ కోడ్ పని తీరు, ఫిర్యాదుల పై స్పందన,వాహనాల తనిఖీ,అనుమానిత వ్యక్తుల కదలికలు, రౌడి షిటర్స్ పై నిఘా,రోడ్డు ప్రమాదాల నిర్మూలన,సైబర్ మోసాల్లో నగదు రిఫండ్,దొంగతనాల కేసుల్లో కేసుల డిటెక్షన్ మొదలగు అంశాలను సమీక్షించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విజువల్ పోలీసింగ్ నిర్వహించాలని, పెట్రోలింగ్, బీట్స్ సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించాలని ఆదేశించారు. దుకాణ సముదాయల్లో కాలనీలలో గ్రామాల్లో రహదారుల వెంట సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని దీనిపై ఎక్కువగా దృష్టి సారించాలన్నారు. సైబర్ మోసాలపై మహిళా భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. వర్షసూచన ఉన్నప్పుడు అప్రమత్తంగా పని చేయాలి,వరదలు,నీటి ప్రవాహం అవకాశం ఉన్న ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని, ఎరువుల అమ్మకాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలతో కలిసి మెలిసి ఉండాలని ప్రభుత్వ హాస్టల్ లాంటివి విజిట్ చేయాలని ఆదేశించారు.

# సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్ కు మెరిటోరియస్ సర్వీస్ రివార్డ్ అందించి అభినందనలు తెలిపిన ఎస్పీ::

గంజాయి స్వాధీనం,నకిలీ విత్తనాల స్వాధీనం కేసుల్లో బాగా పని చేసినందుకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ ను బుధవారం సమీక్షా సమావేశం నందు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అభినందించారు. ఈ మేరకు ఐజి కార్యాలయం నుండి వచ్చిన మెరిటోరియస్ సర్వీస్ రివార్డును సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ కు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఉత్తమంగా విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బందికి అందెంచే రివార్డులలో మెరిటోరియస్ సర్వీస్ రివార్డ్ అత్యుత్తమైనదన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డి.ఎస్.పి ప్రసన్నకుమార్, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ హరిబాబు,సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్,రంజిత్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు చరమంద రాజు, రజిత, శివ శంకర్, నాగేశ్వరరావు, రామకృష్ణా రెడ్డి, నరసింహారావు, ఎస్ ఐ లు, సిబ్బంది ఉన్నారు.

# బాలల పరిరక్షణలో భాగస్వాముల పాత్ర కీలకం..!





కడప, జూలై 24(భారత శక్తి) : బాలల రక్షణ, వారి హక్కుల పరిరక్షణలో సంబందిత కమిటీల సభ్యుల భాగస్వామ్యం, వారి పాత్ర అత్యంత కీలకమైనవని.. ఐసిడిఎస్ పీడి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "బాలల రక్షణలో భాగస్వాముల పాత్ర" అనే అంశంపై.. జమ్మలమడుగు మరియు పులివెందుల రెవెన్యూ డివిజన్లలో ఉన్న తహసీల్దార్లు, ఎంపీడీఓలు, బాల సంక్షేమ పోలీసు అధికారులు, మండల విద్యాధికారులకు ఒక్కరోజు అవగాహన వర్క్‌షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా.. మిషన్ వాట్సల్యా పథకంలో భాగంగా, బాలల రక్షణలో కీలకంగా వ్యవహరించే అధికారులైన తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారీలు (%వీూణూం%), బాల సంక్షేమ పోలీస్ అధికారులు (%జబౌూం%), మండల విద్యా అధికారులు (%వీజూం%) పాత్రపై విశేష అవగాహన, చర్చలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా.. జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీలక్ష్మి వర్క్‌షాప్‌ను ప్రారంభించి, బాలల రక్షణలో ప్రతి విభాగం సమన్వయం అవసరమన్నారు. పిల్లలకు సంబంధించిన కేసుల్లో వీరందరి పాత్ర ఎంతో కీలకమని, %జీజీ% చట్టం - 2015, %ూాజూూ% చట్టం - 2012, బాలల వివాహ నిషేధ చట్టం వంటి చట్టాల అమలులో ఈ అధికారుల బాధ్యతలు స్పష్టంగా ఉండాలని అన్నారు.

వర్క్‌షాప్‌లో ముఖ్యాంశాలు..:

1) పిల్లలకు మానవీయ దృక్పథంతో సేవలు అందించడం

2) బాలల వివాహాల నిరోధంలో తహసీల్దార్ల సహకారం

3) సంక్షేమ పథకాల అమలులో %వీూణూ%ల పాత్ర

4) బాలలపై నేరాల విచారణలో %జబౌూ%ల బాధ్యతలు

5) స్కూళ్లలో బాలల రక్షణపై %వీజూ%ల పాత్ర, అవగాహన కార్యక్రమాలు

తదనంతరం వర్క్ షాప్ నందు పాల్గొన్న అధికారులు అందరికీ మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారినీ డి .శ్రీలక్ష్మి సర్టిఫికెట్స్ ఇవ్వడమైనది. చివరగా, అన్ని విభాగాల సమన్వయంతోనే బాలల రక్షణ సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంరక్షణ అధికారులు, సమాజ సంక్షేమ శాఖ ప్రతినిధులు, బాలల హక్కుల పరిరక్షణలో పని చేసే స్వచ్ఛంద సంస్థలు, మరియు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గుర్రం జాషువా వర్ధంతిని ఘనంగా నిర్వహించిన గుర్రం జాషువా సాహిత్య వేదిక..

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి )జూలై24:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని టౌన్ హాల్ నందు గురువారం నవయుగ కవి చక్రవర్తి,కవి సామ్రాట్,కవి కోకిల, పద్మభూషణ్ గుర్రం జాషువా వర్ధంతి ని రిటైర్డ్ ఎంప్లాయ్ సామాజిక ఉద్యమకారుడు



బయ్యారపు రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రం జాషువా సాహిత్య వేదికను ఏర్పాటు చేయడం జరిగింది. గుర్రం జాషువా సాహిత్య వేదిక గౌరవ సలహాదారు బయ్యారపు రామారావు,అధ్యక్షులుగా బయ్యారపు రవీంద్ర ప్రధాన కార్యదర్శిగా, మీసాల వీరబాబు వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సలహాదారుగా వేల్పుల మోషే, సెక్రెటరీ కొల్లోజు నాగేంద్ర చారి, ప్రచార కార్యదర్శి కొత్తపల్లి మధుసూదన్, కోశాధికారి భీమపంగు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి తురక అంజయ్య, సహాయ కోశాధికారి కర్నే శీనులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గుర్రం జాషువా కవితలు సమాజంలో మార్పులకు శ్రీకారం చుట్టాయన్నారు. ఆనాడు సమాజంలో అంటరానితనంను తన కవితల ద్వారా తెలియచేసి మార్పుకు శ్రీకారం చుట్టారని ఆయన రచించిన కవితలకు 1000 కి పైగా సన్మానాలు చేయించుకున్న ఘనుడు గుర్రం జాషువా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా, విద్యార్థులు మీరా, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు

# స్కాలర్షిప్స్ ,ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు చెల్లించాలి.

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 24:ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు,కళాశాలలు బంద్ విజయవంతం అయ్యిందని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకుండా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని దుయ్యబట్టారు గత కొన్ని సంవత్సరాలుగా 8,600 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేసి విద్యార్థులను విద్యకు దూరం కాకుండా చూడాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులు అలాగే ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అద్దె భవనాల్లో నడుస్తున్న పాఠశాలలకు, కళాశాలలు, హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించి,సంక్షేమ హాస్టల్స్ జనరల్ హాస్టల్స్ పెండింగ్ లో ఉన్న మెస్,కాస్మోటిక్స్ బకాయిలను విడుదల చేసి, ధరలకు అనుగుణంగా వాటిని పెంచాలన్నారు. అదే విధంగా బెస్ట్ అవైలబుల్ స్కీమ్ విద్యార్థుల పెండింగ్ బకాయిలను విడుదల



చేయాలన్నారు. ప్రవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని, తదితర డిమాండ్ల విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సూర్యాపేట పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు బంద్ నిర్వహించడం జరిగిందని వారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల విద్యార్థులందరినీ ఐక్యం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ బంద్ విజయవంతానికి సహకరించిన విద్యార్థులకు పాఠశాల కళాశాల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు భీమనపల్లి ప్రకాష్, ఐతరాజు నవీన్, నితిన్,పవన్, కరణ్,వీరబాబు,పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు కట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ ఆపరేటర్లకు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే మంజూరు చెయ్యాలి



సూర్యాపేట జిల్లా బ్యూరో(భారత శక్తి) జూలై 24:సూర్యాపేట జిల్లా కేంద్రం స్థానిక మండల ఆఫీస్ నందు పనిచేస్తున్న ఈ-పంచాయతీ అండ్ ఆర్బిఎస్ఏ కంప్యూటర్ ఆపరేటర్లకు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే మంజూరు చేయాలని ఎంపీడీఓ, ఎంపీవో లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లాలలోని 1579 మంది ఈ-పంచాయతీ అండ్ ఆర్ఎస్ఏ కంప్యూటర్ ఆపరేటర్లుగా మండల స్థాయిలో విధులు నిర్వహిస్తున్నాము. కాగా రాష్ట్రంలో విధులలో ఉన్న ఈ-పంచాయతీ మరియు ఆర్జిస్ఏ కంప్యూటర్ ఆపరేటర్లకు జనవరి 2025 నుండి వేతనాలు కమీషనర్ కార్యాలయం హైదరాబాద్ ద్వారా పొందుతున్నాము. గతంలో పొందిన మా వేతనం రూ.22750/- కి బదులుగా రూ.19500/- ఖాతాలలో జమ అవుతున్నాయని ఇలా వేతనాలు తగ్గించి ఇవ్వడం వలన ఆర్థికముగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ-పంచాయతీ మరియు ఆర్ఎస్ఏ కంప్యూటర్



ఆపరేటర్లుగా తాము 2015 నుండి విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమకు ఇంతవరకు ఉద్యోగ భద్రత కాని, ఎలాంటి సౌకర్యాలు కాని కల్పించలేదు. కావున ఇప్పటికైనా మా చిరు ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని గత 10 సంవత్సరాల నుండి మేము ఎదురుచూసె హెచ్ ఆర్ పాలసీని వెంటనే అమలు అయ్యే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపాలని, వెంటనే పెండింగ్ లో ఉన్న ఏప్రిల్-25, మే-25, జూన్-2025 వరకు గల మూడు నెలల వేతనాలు చెల్లించాలని కోరుతున్నట్టు తెలియజేసారు. దానిలో భాగంగానే మా సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి నేటి నుండి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడానికి ఆపరేటర్ల సంఘం తరుపున విధులు బహిష్కరిస్తున్నట్లు తెలియజేసారు.

# ఆర్ ఎస్ కె లలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయి

### -రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు..

### -రైతులకు ఎరువులు సకాలంలో అందాలిలి

### -జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

వైయస్సార్ కడప,జులై 24(భారత శక్తి):రైతులకు ఎరువులు సకాలంలో ఆర్ ఎస్ కె ల ద్వారా అందేలా పక్కా ప్రణాళిక తో క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ రైతుల ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మరియు మార్కెటింగ్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్ లో ఎరువుల



నిల్వలు,విక్రయాలు, మార్కెటింగ్, పంటలు తదితర అంశాలపై వ్యవసాయ, మార్కెటింగ్ మార్ఫెడ్, డిఎస్ఓ శాఖా అధికారులు, ప్రవేట్ ఎరువుల కంపెనీల ప్రతినిధులుతో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. రైతులకు ఎరువులు అవసరమైన మేర స్టోరేజీ అందుబాటులో ఉందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డిమాండ్ ఆధారంగా ఎరువులు ఆర్ ఎస్ కే ల ద్వారా అందజేస్తామని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు ఆర్ ఎస్ కే లలో 2900 టన్నుల ఎరువులు అందుబాటు లో ఉన్నాయని రైతులు వినియోగించు కోవాలన్నారు. ప్రవేట్ ఎరువుల డీలర్స్ నిబంధనల ప్రకారం ఆన్లైన్ ఈ-పాస్ యంత్రాల ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. బల్క్‌స్టాక్ పెట్టుకుని కృత్రిమ కొరత సృష్టించడం వంటి పనులకు ఆస్కారం లేదని స్పష్టం చేశారు. అలాగే డీలర్స్ రైతుల డిమాండ్ ను ఆసరాగా చేసుకుని అనవసరమైన వేరే ఉత్పత్తులను, పోషకాలను లింక్ చేసి అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకొని,వారి లైసెన్సును రద్దు చేస్తామని హెచ్చరించారు. అలాగే అక్రమ ఎరువుల నిలువలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా లో ఎంత ఎరువులు అలాట్మెంట్ ఉంది,రైతులకు ఏ మేరకు విక్రయించారు, ప్రస్తుతం ఎంత అందుబాటులో ఉందనే వివరాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా లో మార్కెట్ యార్డులలో ఉదయం ఏడు గంటలకే వివిధ జిల్లాల, రాష్ట్రాల పంటల మార్కెట్ ధరల పట్టికను రైతులకు డిస్లే బోర్డుల ద్వారా తెలియజేయాలన్నారు. మార్కెట్ యార్డులలో దళారీలు రైతులను మోసం చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెటింగ్ శాఖలో పారదర్శకత ముఖ్యమని ఎవరైనా నియమాలను ఉల్లంఘిస్తే చర్యలు చేపడతామన్నారు. మండల వారీగా ఆర్ఎస్కే లలో స్టాక్ వివరాలను ప్రతిరోజు మీడియా ద్వారా రైతులకు తెలియజేయాలన్నారు. అలాగే రైతులకు పంటల వారీగా వాట్సాప్ బిజినెస్ గ్రూపును ఏర్పాటు చేసుకొని నిత్యం అందులో రైతులకు అవసరమైన వివరాలు, ప్రయోజనాలను పోస్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జేడి చంద్రా నాయక్,మార్కెటింగ్ ఏ డి అజాద్ వల్లి,మార్క్ ఫెడ్ డి.ఎమ్ పరిమళజ్యోతి, హార్టికల్చర్ అధికారి రవిచంద్రబాబు,డి సి ఓ వెంకటసుబ్బయ్య, ,కోరమాండల్,స్పీక్, ఐ పీల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా కేటీఆర్ జన్మదినవేడుకలు



సంగారెడ్డి (భారత శక్తి ప్రతినిధి) జూలై 24:సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకొని రాష్ట్రానికి మరిన్ని సేవలు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం,మాజీ సి డి సి చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, డా.శ్రీహరి, చింత గోపాల్, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మాజీ జడ్పీటీసీలు కొండల్ రెడ్డి, పాండురంగం, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విఠల్, ఆంజనేయులు, వీరేశం, గోవర్ధన్ రెడ్డి, రషీద్, మజీద్, శ్రవణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు , పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి..



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)జూలై24:ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నెక్కొండ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం నెక్కొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండి%శీ%గ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్, ఎస్.ఐ మహేందర్ పాల్గొన్నారు.

# క్లీనింగ్‌కు ముందు - తర్వాత..

## బుల్కాపూర్ నాలా శుభ్రమైంది ఇలా..




హైదరాబాద్, (భారత శక్తి ప్రతినిధి )జూలై 24:ఏ నాలాను చూసినా టన్నుల కొద్దీ పేరుకుపోయిన చెత్త బయట పడుతోంది. శంకరపల్లిలోని బుల్కాపూర్ చెరువు నుంచి హుస్సేన్ సాగర్‌కు వరద నీటిని తీసుకువచ్చే నాలా పరిస్థితీ అంతే. ఎంత తీసినా తరగనంత చెత్త బయటపడుతోంది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఈ నాలాను హైడ్రా పరిశుభ్రం చేస్తోంది. టోలీ చౌక్ వద్ద హకీంపేట ప్రాంతంలో బుల్కాపూర్ నాలాను రెండు రోజుల పాటు హైడ్రా సిబ్బంది శుభ్రం చేస్తున్నారు. దీంతో ఈ నాలా పరిస్థితి హైడ్రా చర్యలకు ముందు.. తర్వాతలా మారింది.

# ప్రతి మండలంలో సెంట్రలైజ్డ్ ఆటోమేషన్ కిచెన్ లను ఏర్పాటు చేస్తాం: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, జూలై 24(భారత శక్తి) : రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏర్పాటు చేస్తున్న ఆటోమేషన్ కిచెన్ (మోడల్ కిచెన్) లను జిల్లాలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.గురువారం చింతకొమ్మ దిన్నె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, జె. కొత్తపల్లె ఉన్నత పాఠశాలలలో జరుగుతున్న సెంట్రలైజ్డ్ ఆటోమేషన్ కిచెన్ హాల్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.చింతకొమ్మ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జె. కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో సెంట్రలైజ్డ్ ఆటోమేషన్ ఆఫ్ కిచెన్స్ (మోడల్ కిచెన్) భవన నిర్మాణ పనులను పరిశీలించి సంబందిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వంట నిర్వాహకులతో మాట్లాడారు. ప్రస్తుతం నిర్వహణలో ఉన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నిర్వాహణ ఎలా సాగుతోందని అడుగుతూ.. ఇంజనీరింగ్ అధికారులకు మోడల్ కిచెన్ నిర్మాణ పనులపై పలు సూచనలు ఇచ్చారు. సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ హాలు నిర్మాణ పనుల్లో వినియోగిస్తున్న మెటీరియల్, పరిసరాలను క్షున్నంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రానికే ఆదర్శంగా జిల్లాలో నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ హాళ్లను.. జిల్లాలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే.. జిల్లా కేంద్రంలోని కదా మున్సిపల్ మెయిన్స్ హైస్కూలులో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ మోడల్ కిచెన్ ద్వారా నగర పరిధిలోని పలు పాఠశాలలకు సరైన సమయమికోడొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం సరఫరా చేయడం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో కడప ఆర్టీవో జాన్ ఇర్విన్, ఆగ్రోస్ డిఎం, సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్ నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, హౌసింగ్ పీడి రాజరత్నం, సికె దిన్నె తహసిల్దార్ నాగేశ్వరరావు, డీఈవో శంశుద్దిన్, ఏపీఎస్పీడిసిఎల్, ఆర్డబ్ల్యూఎస్, పీఆర్, ఎస్ఎస్ఏ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ఎంఇఓ, ఆయా పాఠశాలల హెచ్ఎం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే మహిళల భవిష్యత్తు: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూలై 24 :విద్యార్థినులు, విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తును స్వయం సాధికారత వైపు తీర్చిదిద్దుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ వర్షాన్ని లెక్కచేయకుండా సంగారెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలనుకళాశాల ప్రాంగణం ను సందర్శించారు . కళాశాల ప్రాంగణం లో నిర్వహిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. చదువుతో నే మహిళలకు భవిష్యత్తు, భద్రత అని అన్నారు . వసతి గృహంలో సౌకర్యాలు ఎలాఉన్నాయి అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు .విద్యార్థుల హాజరును పరిశీలించిన కలెక్టర్, తరగతుల నిర్వహణ పద్ధతులు, అధ్యాపకుల వివరాలు ఆరా తీశారు. వసతి గృహంలో శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

మహిళా కళాశాలలో భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. రాత్రివేళ భద్రతా సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో ఉన్నాయా అని ప్రశ్నించారు . సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల అన్నారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వసతిగృహ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అరుణాబాయి , సంగారెడ్డి తాసిల్దార్ జయరామ్, వసతి గృహ సంక్షేమ అధికారి కల్పన ,సిబ్బంది పాల్గొన్నారు .

# గాంధారి మండలంలో విస్తృతంగా పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 24: గురువారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తో పాటు ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి గాంధారి మండలంలో విస్తృతంగా పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తిప్పారం వాగుపై గల లో లెవెల్ బ్రిడ్జిని అధికారులతో కలిసి పరిశీలించారు. గత సంవత్సరం అధిక వర్షాలు కురిసినప్పుడు లో లెవల్ బ్రిడ్జి పై నుండి వరద నీరు ప్రవహించి రాకపోకలకు ఇబ్బంది అయినా దృశ్యం ఈసారి ముందు జాగ్రత్తగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలపై అధికారులకు ఆదేశించారు.వాగులో ఉన్న చెత్త చెదారం, బురదను తొలగించి వాగులో పైనుండి వచ్చే వర్షం నీరు కిందికి సాఫీగా వెళ్లేలా చూడాలని అన్నారు. అదేవిధంగా అధికంగా వర్షాలు కురిసినప్పుడు జిల్లాలో గుర్తించిన 38 ప్రాంతాలు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 12 ప్రాంతాలు ఉన్నాయని వాటితో పాటు బ్రిడ్జిలు, రోడ్లపై నుండి వరద నీరు ప్రవహించే ప్రాంతాలను గుర్తించి ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేసి వాగులకు ఇరువైపులా బారికేడింగ్ చేయాలని అన్నారు. రెవెన్యూ పంచాయతీ ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ పోలీస్ శాఖ వారు బృందం ఏర్పాటు చేసుకొని కోఆర్డినేషన్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.గాంధారి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు ఆకుల బాలయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిల్లర్స్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయినందున మిగతా నిర్మాణం కూడా వేగవంతం చేయాలని లబ్ధిదారుకు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ఎక్కడ కూడా ఇసుక, మొరం సమస్య లేదని ప్రభుత్వం సూచించిన విధంగా నాణ్యతగా ఇండ్లను నిర్మించుకొని త్వరగా గృహప్రవేశాలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను ప్రారంభించడానికి డబ్బులు ఇబ్బందిగా ఉన్న నిరుపేద లబ్ధిదారులకు ఐకెపి ద్వారా ముందస్తు రుణం అందించాలని లబ్ధిదారులు ఐకెపి గ్రూపులో లేకపోతే గ్రూపులో చేర్చి మరీ రుణాలను అందించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా జరిగేలా పర్యవేక్షించాలని హౌసింగ్ పీడీ విజయపాల్ రెడ్డి, ఏఈ హౌసింగ్ స్వర్ణలతను ఆదేశించారు. గాంధారి ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను, మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ రిజిస్టర్ ను, ఆసుపత్రిలో పారిశుద్ధ్యం తీరును పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఈ ఆస్పత్రిలో సాధారణ ప్రసవాలు చేస్తున్నందుకు వైద్యాధికారులను అభినందించారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి గైనకాలజిస్ట్ డాక్టర్ ను నియమించినట్టు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇది వ్యాధులు అధికంగా వ్యాపించే సమయమని సాధారణంతో పోలిస్తే ఈ సమయంలో 20% అధికంగా రోగులు ఈ ఆస్పత్రికి వస్తున్నారు, కాబట్టి వైద్యాధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. సమయంలో జ్వరం వాంతులు విరేచనాలతో ఎక్కువమంది రోగులు వస్తారని అవసరమైన అన్ని మందులను ముందస్తు స్టాక్ పెట్టుకోవాలని అన్నారు. ఆస్పత్రిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన వారికి రక్త మూత్ర పరీక్షలు నిర్వహించి వైద్యం అందించాలని అన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ ను ఆసుపత్రికి అనుసంధానించి శుద్ధమైన నీటిని సరఫరా చేయాలని, మిషన్ భగీరథ ఏఈ ని ఆదేశించారు, ఆస్పత్రి ఆవరణలో గల పిచ్చి మొక్కలను చెత్త చెత్తారం తొలగించి శుభ్రపరచాలని జిల్లా పంచాయతీ అధికారి మురళిని ఆదేశించారు. టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని అదే విధంగా ఆసుపత్రి ఆవరణ చాలా విశాలంగా ఖాళీగా ఉన్నందున వెంటనే వన మహోత్సవం కార్యక్రమం ద్వారా



మొక్కలను నాటి సంరక్షణ చేపట్టాలని ఎంపీడీవో రాజేశ్వర్ ను ఆదేశించారు.

గాంధారి సామాజిక ఆసుపత్రిలో వైద్యులు, మందులు అందుబాటులో ఉన్నాయని ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిని వైద్య సేవలు పొందాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ విజయలక్ష్మి, వైద్యులు సంగీత్ కుమార్, ప్రసన్న, సుదీప్ తదితరులు ఉన్నారు.జిల్లా కలెక్టర్ గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో కలిసి వనమహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటారు. కళాశాల ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వర్షపు నీటి గుంట నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాల మరమ్మత్తులు, పెయింటింగ్, విద్యుత్ మరమ్మతు, త్రాగునీరు ఏర్పాటు కోసం 22 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని వెంటనే వాటితో పనులు ప్రారంభించి నాణ్యతగా పనులు పూర్తి చేయాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అధిక సంఖ్యలో విద్యార్థులు అడ్మిషన్ పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కళాశాలకు వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు రావడానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం సరిగా లేదని విద్యార్థులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా విద్యార్థులు ఏయే గ్రామాల నుండి కాలేజీకి వస్తున్నారో వివరాలను అందించాలని కాలేజ్ ప్రిన్సిపాల్ గంగాధర్ ను ఆదేశించారు. టీఎస్ ఆర్టీసీ వారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ జిల్లా అధికారి షేక్ సలాం, డిఆర్డీఓ సురేందర్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ గాంధారి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్టోర్ రూమ్ ను, మెనూ షార్టును పరిశీలించి ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని వేడివేడిగా వండి వడ్డించాలని విద్యాలయ ప్రత్యేక అధికారి శిల్పను ఆదేశించారు. వర్షాకాలం కాబట్టి విద్యాలయ ఆవరణలో చెత్తాచెదారం పిచ్చి మొక్కలు ఉంటే పాములు తేళ్లు వచ్చే విద్యార్థులకు హాని చేసే అవకాశం ఉంటది కాబట్టి పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న నాణ్యమైన ఉచిత విద్య భోజన వసతి ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు.చివరిగా మండలంలో గల రెవెన్యూ, ఫారెస్ట్ వివాదంలో ఉన్న భూములను రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో కలిసి సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను సరిచూసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ రేణుక చౌహాన్ ను ఆదేశించారు.

# విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలి:జిల్లా కలెక్టర్

## విత్తనాలు,ఎరువులు రైతులకు సరిపడా ఉన్నాయి

## - రైతులు ఆందోళన చెందొద్దు.





ఏటూరు నాగారం/ములుగు జిల్లా ప్రతినిధి, జులై 25 (భారత శక్తి) : ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సరిపోను అందుబాటులో దుకాణాలలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.గురువారం ఏటూరు నాగారం మండలం చిన్నబోయిన గ్రామం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఎరువుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులు, లైసెన్స్ పత్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసుకున్నారు.

దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. రిజిస్టర్ సక్రమంగా నిర్వహించాలని పిఎసిఎస్ ఇబ్బందికి సూచించారు. ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ వేణుగోపాల్, పి ఎస్ సి ఎస్ సీఈఓ గౌరి, ఏ ఈ ఓ రాజు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సాక్షుల కథనం ప్రకారం 22,లక్షల 80000/- కల్తీ మద్యం స్వాధీనం.

## -అధికారుల అండదండలు లేకుండా ఇంత పెద్ద దందా కొనసాగదని గ్రామస్తుల వాదన.


## -250 కాటన్ లు జెసిబి ట్రాక్టర్ సీజ్

## -తవ్వకాలు జరిపి మరీ స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ శాఖ


## -రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గాకుండా విచారణ జరగాలి: ప్రతిపక్ష నాయకులు

## -స్థానిక సంస్థల లబ్ది కొరకే పార్టీల రంగు పూత









సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 24:ఏపీ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారి సమాచారంతో తెలంగాణ స్టేట్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్, భారీగా స్పిరిట్ నకిలీ లేబుల్స్ భారీ కాటన్లలో కల్తీ మద్యం ఎక్సైజ్ హీల్స్, ఫోర్ వీలర్ స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసి విచారణ చేయడం జరిగింది సిండికేట్ మద్యం టెండర్ దారుల అత్యాశతో సంపాదినే ధ్యేయంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ వారి కుటుంబాల బాగు కొరకు ఇతర కుటుంబాలను నాశనం అయినా తమకు ఏమి అవుతుందని అధికారుల అండ ఉన్నంతవరకు అన్న చందంగా మేళ్లచెరువు చింతలపాలెం మఠంపల్లి మండలానికి చెందిన బడాబాబులు మద్యం టెండర్లు పొందినవారు సిండికేట్ అవతారమెత్తి హుజూర్ నగర్, కోదాడ, నియోజకవర్గాలలో,ఆంధ్రా ప్రాంతాలకు కల్తీ మద్యాన్ని అమ్మకాలు చేస్తున్నారని ఆరోపణలు వినపడుతున్నాయి ఎక్సైజ్ శాఖ అమ్మకాలపై ఉన్న దృష్టి షాపులలో ఏ ఏ మద్యం అమ్ముతున్నారో ఎలాంటి తనిఖీలు చేయకపోవడంతో సిండికేట్ మాఫియాకు మూడు పువ్వులు ఆరు కాయల్లా కల్తీ మద్యం ఏరులై పారుతుంది. ఇప్పటికైనా అధికారులు కల్తీ మద్యానికి సహకరించిన వారి అందరి పై ప్రత్యేక నిఘవర్గాలతో జిల్లా స్థాయి అధికారులతో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గాకుండా విచారణ జరగాలని ప్రతిపక్ష నాయకులు కోరుతున్నారు.మేళ్లచెరువు మండలంలోని రామాపురం గ్రామంలో కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠా తయారుచేసిన మద్యం సుమారు 250 కాటన్ లు ఒక్కొక్క కాటన్ లో 48 కోటర్స్ ఒక్కొక్క కోటర్ విలువ 190 రూపాయలు. మొత్తం 12వేల కల్తీ మద్యం కోటర్స్ సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రత్యేక సాక్షుల కథనం బట్టబయలైంది బుధవారం రాత్రి హుజూర్నగర్ ఎక్సైజ్ శాఖ అధికారులు జిల్లా ఎక్సేంజ్ అధికారులు సంయుక్తంగా రామాపురంలో కల్తీ మద్యం లో నిందితుడు శివశంకర్ స్నేహితుడు రంగి శెట్టి సైదేశ్వరరావు పొలంలో రెండు చోట్ల భారీ తవ్వకాలు చేసి దాచిపెట్టిన 250 కాటన్ల కల్తీ మద్యాన్ని ఎక్సేంజ్ అధికారులు తవ్వకాలు జరిపి మరి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం మద్యం దాచేందుకు తరలించేందుకు సహకరించిన జెసిబి, ట్రాక్టర్ లను సీజ్ చేసి అదుపులో తీసుకున్నారని సమాచారం ఇంకా మరిన్ని చోట్ల విచారణ జరిపే అవకాశం ఉందని ప్రత్యేక సాక్షుల వాదన 12000ఐ190౬22,80,000/- విలువ ఉండవచ్చని అంచనా ఇంకా మరిన్ని దాడులు జరుగుతున్నాయని సమాచారం. ఇట్టి విషయాలపై ఎక్సైజ్ శాఖ మీడియాకు సమాచారం ఇవ్వకుండా జాగ్రత్త పడడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇంత భారీ స్కామ్ లో నిజమైన నిందితులను, సహకరించిన బడా బాబులను పక్కన పెట్టి కొసరి వ్యక్తులను పట్టుకుని తీగలాగుతున్నట్లుగా డొంకను కదిలించే పరిస్థితి కొనసాగడం లేదని పార్టీ రంగు పూసి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేలా చూస్తున్నారని రామాపురం గ్రామాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. బిహారీలను తీసుకొచ్చి ఆంధ్ర వ్యక్తులు తెలంగాణ బడా బాబులను కలుపుకుని పెద్ద ఎత్తున కల్తీ మద్యం తయారు చేస్తుంటే ఆంధ్రా పోలీసులు చెప్పేంత వరకు తెలియదా అంటూ ఇందులో అందరి అధికారుల ప్రమేయం లేకుండా ఇంత పెద్ద దందా కోనసాగదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

# అలుపెరుగని కలం శ్రామికుడు

## జర్నలిస్టుల ఆపద్బాంధవుడు..
## ఎందరో జర్నలిస్టులకు ఆదర్శంగా నిలుస్తున్న లాయక్ పాషా.
## సుదీర్ఘకాలంగా జర్నలిజం ప్రయాణం.
## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధన కై పోరాటం
## తెలంగాణ ఉద్యమ నేతగా జాతీయ స్థాయిలో గుర్తింపు.
## జిల్లాలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు.
## జర్నలిస్టులకు అండగా నిలుస్తూ సామాజిక సేవలు.
## నేడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సయ్యద్ లాయక్ పాషా జన్మదినం.



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో సయ్యద్ అలీ.జూలై 24 (భారత శక్తి) : అలుపెరుగని కలం శ్రామికుడు, జర్నలిస్టుల ఆపద్బాంధవుడు మీడియా విలువలు కాపాడుతూ నిత్య,నిరంతరం జర్నలిస్టులకు అండగా నిలుస్తున్న టీయూడబ్ల్యూజే 143 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా జన్మదిన వేడుకలు వేములవాడ పట్టణంలో శుక్రవారం ఘనంగా జరగనున్నాయి.ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజు వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జర్నలిస్టులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. ముందుగా పట్టణంలోని పలు ప్రాంతాలలో మొక్కలు నాటి, రోగులకు పండ్ల పంపిణీ చేసి పలు కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం లాయక్ పాషా జన్మదిన వేడుకలు ప్రారంభించనున్నారు. సుదీర్ఘ కాలంగా ప్రింట్ మీడియా రంగంలో పనిచేస్తున్న లాయక్ పాషా సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలు, అన్యాయాలపై గళం విప్పాలనే గొప్ప సంకల్పంతో జర్నలిస్టుగా తమ ప్రస్థానం దాదాపు 27 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని ఇంకా కొనసాగిస్తున్నారు. 1998లో తన ప్రస్థానాన్ని మొదలు పెట్టి ప్రజాశక్తి, ప్రజాతంత్ర జిల్లా స్టాఫ్ గా, ప్రస్తుతం ఆంధ్రప్రభ దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ గా కొనసాగుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ మన్ననలు పొందారు.2000 సంవత్సరంలో వేములవాడ జర్నలిస్ట్ యూనియన్ లో అడుగుపెట్టి ప్రెస్ క్లబ్ బలోపేతానికి కార్యాచరణ రూపొందించారు.ప్రెస్ క్లబ్ కు ఆయన చేసిన సేవలను గుర్తించి ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికల్లో ప్రెస్ క్లబ్ సభ్యులు లాయక్ పాషా ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.అంతేకాకుండా వేములవాడ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించిన లాయక్ పాషా 2009 నుండి 2014 వరకు అధ్యక్షుడిగా పనిచేసిన గొప్ప అనుభవం ఉంది. అంతకుముందు ప్రెస్ క్లబ్ కోశాధికారి, ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జిగా యూనియన్ లో చురుకైన పాత్రను పోషించారు.

లిఉత్తమ జర్నలిస్టుగాలి

జర్నలిస్టుగా 27 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో గ్రామీణ ఉత్తమ జర్నలిస్టుగా, ఆంధ్రప్రభ ఉత్తమ జర్నలిస్ట్, ప్రజాశక్తి ప్రజాతంత్ర పత్రికలలో ప్రత్యేక కథనాలు అందించి పలు అవార్డులు అందుకున్నారు. జర్నలిస్టుల సంఘం బలోపేతానికి ఎనలేని కృషిచేసి ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా జర్నలిస్టు సమస్యలపై జాతీయ స్థాయిలో పోరాటం చేశారు.

లితెలంగాణ ఉద్యమంలో కీలక పాత్రలి

మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో వేములవాడ నడిబొడ్డున తోటి జర్నలిస్టులతో కలిసి తెలంగాణ నినాదాన్ని గట్టిగా నినదించిన కలం యోధుడు లాయక్ పాషా.జర్నలిస్ట్ సంఘం సీనియర్ నేత మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణచే తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం జెండాను ఎగరవేశారు.ఆ తరుణంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నో పదవులు పొంది తెలంగాణ ఉద్యమానికి లాయక్ పాషా ఊపిరి పోశారు.అల్లం నారాయణ మల్లెపల్లి లక్ష్మయ్య,క్రాంతి కుమార్, పల్లె రవికుమార్, రమణన్న అడుగులో అడుగేసి, భుజం భుజం కలిపి తెలంగాణ ఉద్యమంలో సకల జనభేరి, సకల జనుల సమ్మె ,సాగరహారం ,చలో ఢిల్లీ , మాక్ అసెంబ్లీ లతోపాటు ఎన్నో ధర్నాలు,రాస్తారోకోల్లో పాల్గొని లాఠీ





దెబ్బలకు గురైన ఘటనలు కో కొల్లలు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఢిల్లీలో జరిగిన చలో ఢిల్లీ కార్యక్రమానికి వేములవాడ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులను తరలించి ఢిల్లీలోని గల్లీలలో తమ ఉద్యమ పట్టును నిరూపించుకున్నారు.హైదరాబాద్ పట్టణంలో జరిగిన తెలంగాణ ఉద్యమ సభల పోరాటాలకు కూడా పెద్ద సంఖ్యలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నుండి జర్నలిస్టులను తీసుకెళ్లి తెలంగాణ సాధనలో తనదైన పాత్రను పోషించారు. అటు ఉద్యమ నాయకునిగా పనిచేస్తూనే వేములవాడ జర్నలిస్టుల సంఘానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేసిన ఘనత ఆయనది.

లిసంఘ బలోపేతానికి కృషిలి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో టియుడబ్ల్యూజే 143 సంఘ నేత, మాజీ ప్రెస్ ప్రెస్ అకాడమీ అధ్యక్షులు అల్లం నారాయణచే నడుస్తున్న సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంఘ బలోపేతానికి కృషి చేసి జిల్లాలోనే ఎంతోమంది జర్నలిస్టులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున యూనియన్ సభ్యత్వం చేయించడంలో కీలక పాత్ర పోషించారు.. ప్రస్తుతం వివిధ సంఘాలతో పోల్చుకుంటే 143లో పెద్ద మొత్తంలో జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోవడంతో రాష్ట్రస్థాయిలో లాయక్ పాషాకు మంచి పేరు వచ్చింది.

లిజర్నలిస్టుల సంక్షేమానికి కృషిలి

వేములవాడలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో యూనియన్ రాష్ట్ర స్థాయి సమావేశాలను నిర్వహించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం,వారి సంక్షేమం కోసం ఆనాటి నుండి నేటి వరకు సేవలు అందిస్తూనే ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు బాసటగా నిలుస్తూ ప్రభుత్వ పరంగా ఆదుకోవడంలో లాయక్ పాషా ముందుండి పెద్దన్న లాగా వ్యవహరిస్తున్నారు. వారి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ద్వారా నగదును అందించడంతోపాటు వారి కుటుంబ సభ్యులకు

పెన్షన్ అందించడంలో కృషి

చేస్తున్నారు. గతంలో మరణించిన ఎందరో జర్నలిస్టుల కుటుంబాలకు నెల నెల పెన్షన్ అందేలా ప్రభుత్వం

తరుపున సహాయసహకారాలు అందించారు.దశాబ్దకాలంగా పెండింగ్ లో ఉన్న నివేశన స్థలాల సమస్యలను ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఎంతో మంది జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇప్పించడంలో లాయక్ పాషా కీలక పాత్ర పోషించారు.మరి ముఖ్యంగా విలేకరులందరు సమానమే అన్న భావనను ప్రస్తావిస్తూ చిన్నా పెద్ద తేడా లేకుండా కలిసికట్టుగా జర్నలిస్టుల సంక్షేమం కోసమే పోరాటం చేస్తున్న వ్యక్తి గా విశేష మన్ననలు పొందుతున్నారు. అలాగే జర్నలిస్టులకు ఎవరికైనా ఆరోగ్య సమస్యలు వచ్చినా వెంటనే స్పందిస్తూ వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారు. అంతేకాకుండా. గతంలో కూడా కరోనా వైరస్ తో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు 1లక్ష రూపాయలు వారి కుటుంబాలకు అందించి ముఖ్య పాత్ర వహించారు.గతంలో కూడా విపత్కర సమయంలో జర్నలిస్టులు ప్రభుత్వానికి అందిస్తున్న సేవలను గుర్తించి గతంలో ఎందరో కలెక్టర్లు, అధికారులచే లాయక్ పాషా మన్ననలు పొందడమే కాకుండా, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ప్రతి సంవత్సరం తన జన్మదిన సందర్భంగా ఎంతోమంది రోగులకు రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడి వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. మీడియా విలువల కోసం నిక్కచ్చిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతున్న జర్నలిస్ట్ సయ్యద్ లాయక్ పాషా ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో

జరుపుకోవాలని తోటి జర్నలిస్టులు, బంధువులు, శ్రేయోభిలాషులు కోరుకుంటున్నారు.జయహో లాయక్ భాయ్.. జనమ్ దిన్ ముబారక్ భాయ్...

# కుంటాల మండల గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం -అధికారుల నిర్లక్ష్యం.







భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 24: నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని గ్రామాల్లో పరిస్థితి తీవ్రంగా దిగజారిందినిర్మల్ జిల్లా కుంటాల మండలానికి చెందిన అనేక గ్రామాలు ఈ మధ్య కాలంలో పారిశుధ్య పరంగా పూర్తిగా అధోగతికి గురయ్యాయి.

చెత్త నిర్వహణలో సక్రమమైన వ్యవస్థ లేకపోవడం, డ్రైనేజీ నీళ్లు వీధులపై పారడం, చీమలు, దోమలు పెరగడం వంటివి ప్రజల ఆరోగ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, పంచాయితీల సక్రమ కార్యాచరణ లేకపోవడం దీనికి ప్రధాన కారణాలుగా చూపబడుతున్నాయి.చెత్త పేరుకుపోతున్న వీధులు %-% వాసనతో బతకలేని స్థితిచెత్త సరిగ్గా తొలగించకపోవడం వల్ల ప్రతి వీధి చెత్త పేరుకుపోయిన పొలంగా మారిపోయింది. ఇంటి వద్దే బాజారులా చెత్తనిపోతుంది.

రోడ్డుపై గుటక వేసిన మురుగు నీళ్లలో పిల్లలు ఆడుకుంటున్నారు. వానపడితే వీధులు పూర్తిగా మురుగునీళ్లలో మునిగిపోతున్నాయి. స్థానికంగా ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయి %-% ఫీవర్లు, చర్మవ్యాధులు, దోమల వలన వచ్చే వ్యాధులు రోజురోజుకూ పెరుగుతున్నాయి.

“ఫిర్యాదులు వినే వారే లేరు” %-% ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

స్థానిక ప్రజలు ఎన్నిసార్లు అధికారులను కోరినా, వారు స్పందించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థుల చెబుతోంటే %-

%ෆ “మేము పదిసార్లు పంచాయితీ కార్యాలయంలో చెబుతున్నాం, సిబ్బంది చెత్త తీసుకెళ్లడానికి రారు. ఎవరూ పట్టించుకోవడం లేదు. మేము ఎక్కడికి వెళ్లాలి?”

పారిశుధ్యం లోపించటం వల్ల ప్రజల జీవితం సంకటంలో

పరిశుభ్రత లేకపోవడం అనేది కేవలం దుర్వాసన విషయం మాత్రమే కాదు, ఇది ఒక ఆరోగ్య సంక్షోభానికి దారితీస్తోంది. గ్రామాల్లో పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు తీవ్రమైన ఆరోగ్యసమస్యలకు గురవుతున్నారు. వాస్తవానికి ప్రభుత్వం “స్వచ్ఛ భారత్”, “గ్రామీణ శుభ్రత మిషన్” వంటి పథకాలను అమలు చేస్తున్నప్పటికీ, స్థానికంగా ఆ పథకాల ప్రభావం కనిపించడం లేదు.

ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలి

ఈ పరిస్థితుల్లో అధికారులు వెంటనే స్పందించి:

ప్రతి గ్రామంలో చెత్త తొలగింపు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి

డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలి

పారిశుధ్య సిబ్బందిని నియమించి ప్రతి రోజు క్లీన్ చేసేలా చూడాలి

ఆరోగ్యశిబిరాలు ఏర్పాటు చేసి గ్రామస్థులకు వైద్యం అందించాలి

ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించాలి

అయితే ఇలాంటి చర్యలు తీసుకోకపోతే, పరిస్థితే కాదు ప్రజల సహనమూ నశించుతుంది. ప్రజలు ఇప్పుడు ప్రభుత్వాన్ని, సంబంధిత శాఖలను ప్రశ్నిస్తున్నరు:

ෆ “పన్నులు వేస్తున్నారు, అధికారులున్నారు%ී% మరి శుభ్రత ఎందుకు లేదు?”

ఈ గ్రామాల్లో పారిశుధ్య బాగు చేయాలంటే...

? ప్రజలు ఐక్యంగా అధికారులు ఎదుట సమస్యలు తేల్చాలి

? గ్రామ పంచాయితీలపై సమీక్ష జరపాలి

? మీడియా ద్వారా సమస్య వెలుగులోకి తెచ్చాలి

? జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వినతిపత్రాలు సమర్పించాలి

ప్రతి గ్రామం పరిశుభ్రమవ్వాలి %-% ఆరోగ్యంగా బతకడం . తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి : కిస్సాన్ మోర్చా






(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 24: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, భారతీయ కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నేడు కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు మాట్లాడుతూ, రుణమాఫీ కాని రైతులకు 2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలనీ, పది రకాల పంటలకు వరిధాన్యం, మొక్కజొన్న, కందులు, సోయాబీన్స్, పత్తి, మిర్చి, పసుపు, ఎర్రజొన్న, చెరుకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలనీ, రైతులకు ప్రతి ఎకరానికి పదిహేనువేల రూపాయలు ప్రతి సంవత్సరానికి రైతు భరోస చెల్లిచాలనీ, రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ భీమాను అమలు చేయాలనీ, నకిలి విత్తనాలు విక్రయించే వారిపై చర్యలు తీసుకొనుటకు ప్రతి జిల్లాలో ఒక ఐ పి స్థాయిలో అధికారి స్థాయిలో విజిలెన్స్ లో మానిటేరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలనీ, సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను అందించాలని డిమాండ్ చేశారు. అలాగే పండ్ల తోటల రైతులను ఆదుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు గంగారెడ్డి, మహిపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బీజేపీ నాయకులు నరేందర్ రెడ్డి, లింగారావు, రవీందర్, రాజ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరు మండలంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పలు పర్యటనలు

నంగునూరుమండల కేంద్రంలోనీ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్, ఓపి, అడ్మిషన్ రిజిస్టర్లు వెరిఫై చేసి అనుమతి లేనిదే సెలవు మంజూరు చేయవద్దని ఆదేశించారు. డ్యూటీ డాక్టర్ రిజిస్టర్ లో సంతకం చేసి ఆసుపత్రిలో లేనందున అసహనం వ్యక్తం చేసి రిజిస్టర్ లో కంప్లైంట్ రాయగా కలెక్టర్ సమాచారం తెలీగానే వెంటనే విచ్చేసిన డాక్టర్ నీ డ్యూటీ సమయం లో ఆసుపత్రి వదిలితే కటిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 24: నిర్మల్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నదులు, వాగుల పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు సూచించారు.



ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు సంబంధిత శాఖల అధికారులు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండి తక్షణ పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

భారీ వర్షాల వలన ఎక్కడైనా ప్రమాదం ఎదురైతే లేదా సాయం అవసరమైతే, నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 91005 77132 ను వెంటనే సంప్రదించాలని ప్రజలకు ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.




# రిషభ్ పంత్‌కు గాయం..
# వైద్యబృందం నివేదిక ఇదేనా?

ల ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టు సందర్భంగా రిషభ్ పంత్ ( తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. అతడి గాయంపై బీసీసీఐ అధికారికంగా అప్‌డేట్ ఇవ్వలేదు. అయితే, జాతీయ మీడియాలో మాత్రం 'పంత్ ఇంజూరీ రిపోర్ట్' అంటూ చక్కర్లు కొడుతున్నాయి. దీని ప్రకారం ఆరు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్య బృందం సూచించినట్లు వార్తలు వస్తున్నాయి. పంత్ కుడికాలు చివరి వేలికి ఫ్రాక్చర్ అయినట్లు అందులో పేర్కొన్నాయి. ఈ సిరీస్ నుంచి వైదొలిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం. వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ ఆడుతూ బంతి బలంగా పాదానికి తాకింది. నొప్పితో పంత్ విలవిలాడిపోయాడు.

"రిషభ్ పంత్ సిరీస్ నుంచి రూల్డ్‌ఔట్. గత రాత్రి స్కానింగ్ కోసం వెళ్లాడు. రివీల్ అయిన రిపోర్టుల ప్రకారం.. కుడికాలు చివరి వేలికి ఫ్రాక్చర్ అయింది. మళ్లీ బ్యాటింగ్‌కు వచ్చే అవకాశాలు లేనట్లే. తీవ్రమైన నొప్పితో బాధ పడుతున్నాడు" అని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. నొప్పి నివారణ మాత్రలు వినియోగించి బ్యాటింగ్ చేస్తాడని తొలుత అభిమానులు భావించారు. కానీ, నిలబడేందుకూ ఇబ్బంది పడటంతో బెంచ్‌కే పరిమితం అవుతాడని కథనాలు స్పష్టం చేశాయి. ఈ మ్యాచ్‌లో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ చేయడం ఖాయమే. లార్డ్స్ టెస్టులోనూ ధ్రువ్ ఈ బాధ్యతలను నిర్వర్తించిన సంగతి తెలిసిందే.

**ఇషాన్ కిషన్‌కు పిలుపు వస్తుందా?**

ప్రస్తుతం జట్టులో ధ్రువ్ జురెల్ స్పెషలిస్ట్ వికెట్ కీపర్. కేఎల్ రాహుల్ కూడా కీపరే. ఈ క్రమంలో మరో వికెట్ కీపర్ ఇషాన్ కిషన్‌ను ఇంగ్లాండ్‌కు పిలిపించే అవకాశాలు ఉన్నట్లు క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. ఎడమ చేతివాటం బ్యాటర్ అయిన ఇషాన్ ప్రస్తుతం మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. బీసీసీఐ ఆగ్రహానికి గురైనప్పటికీ.. తర్వాత దేశవాళీలో ఆడి సెంట్రల్ కాంట్రాక్ట్‌ను దక్కించుకున్న ఇషాన్ వైపే మేనేజ్‌మెంట్ మొగ్గు చూపే అవకాశం ఉంది. ధ్రువ్‌కు చివరి టెస్టులో ఆడే ఛాన్స్ ఇచ్చినా.. బ్యాకప్‌గా ఇషాన్‌ను తీసుకొనే వెసులుబాటు ఉంది.

# గిల్ '90' సెకన్ల వ్యాఖ్యలు నవ్వు తెప్పించాయన్న నాసిర్ హుస్సేన్.. కౌంటర్ ఇచ్చిన డీకే




: భారత క్రికెటర్లపై ప్రత్యర్థి ఎవరైనా కామెంట్ చేస్తే వెంటనే దినేశ్ కార్తిక్ వచ్చేస్తాడు. ప్రస్తుతం కామెంటేటర్‌గా మారాక పంచులూ అలాగే విసురుతున్నాడు. దానికి ఉదాహరణ.. తాజాగా ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ నాసిర్ హుస్సేన్‌కు ఇచ్చిన కౌంటరే. అసలేం జరిగిందంటే?

మాంచెస్టర్ వేదికగా ఇంగ్లాండ్ – భారత్ జట్ల మధ్య నాలుగో టెస్టు ప్రారంభమైన సంగతి తెలిసిందే. వెలుతురు లేమి కారణంగా తొలి రోజు ఆట కాస్త ముందుగానే ముగిసింది. అప్పటికే క్రీజ్‌లో రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్ ఉన్నారు. బంతి సరిగ్గా కనిపించడం లేదని అంపైర్ల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సంఘటనతోపాటు గిల్ ప్రెస్ కాన్ఫరెన్స్‌ను హైలైట్ చేస్తూ నాసిర్ హుస్సేన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. లార్డ్స్ టెస్టు మూడో రోజు '90 సెకన్ల'పాటు ఆలస్యంగా ఇంగ్లాండ్ బ్యాటర్లు క్రీజ్‌లోకి వచ్చినప్పుడు గిల్ చేసిన వ్యాఖ్యలు తనకు నవ్వు తెప్పించాయని నాజర్ వ్యాఖ్యానించాడు. దానికి దినేశ్ కార్తిక్ స్పందించి కౌంటర్ విసిరాడు. వారిద్దరి మధ్య సంభాషణ ఇలా..

నాసిర్ హుస్సేన్: నాలుగో టెస్టు తొలి రోజు చివరి ఓవర్‌లో లైటింగ్ గురించి అంపైర్లు ఆందోళన చెందినట్లు ఉన్నారు. కానీ, వారి వద్ద లైట్ మీటర్లు కూడా లేవు.

దినేశ్ కార్తిక్: లైటింగ్ గురించి భారత బ్యాటర్లు అంపైర్ల దృష్టికి తీసుకెళ్లడం తెలివైన నిర్ణయమే. ఇప్పటికే రెండుసార్లు వికెట్లను కోల్పోవడం చూశాం. ఇక కొత్త బంతిని ఎదుర్కొనే క్రమంలోనూ ఆటను ఆపేందుకు ప్రయత్నించిన సందర్భాలూ ఉన్నాయి.

నాసిర్ హుస్సేన్: అయితే, లార్డ్స్‌లో ఆటను ఆలస్యం చేసేందుకు ఇంగ్లాండ్ జట్టు ప్రయత్నించిందని భారత సారథి గిల్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చేసిన వ్యాఖ్యలు నాకు నవ్వు తెప్పించాయి. ఒకేఒక్క ఓవర్ కోసం చేసిందనడం హాస్యాస్పదంగా అనిపిస్తోంది. ప్రతి జట్టూ (ఇప్పుడు మాంచెస్టర్ టెస్టును ఉద్దేశించి) ఇలా చేస్తుంది. వారైనా లైటింగ్ కింద జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌ను ఎందుకు కోరుకుంటారులే?

దినేశ్ కార్తిక్: మీరు అన్నట్లు.. లార్డ్స్‌కు, ఇక్కడికి చాలా వ్యత్యాసం ఉంది. ఇక్కడ భారత జట్టు ఆటగాళ్లు ఏమీ క్రీజ్‌లోకి వచ్చి బ్యాటింగ్ చేసేందుకు 90 సెకన్ల సమయం తీసుకోలేదు. శుభ్‌మన్ గిల్ ఎలాంటి సమస్యను ఎదుర్కొన్నాడో దానిని చెప్పాడు. అక్కడ స్ట్రైక్‌ను తీసుకోవడానికి జాప్యం జరిగిందనేది వాస్తవం. అదే అతడికి సమస్యగా అనిపించింది.






# నైట్ వాచ్‌మెన్ కాదుగా.. శార్దూల్ ఎందుకు?
# సుందర్‌ను పంపాల్సింది: మాజీలు

భారత జట్టు మేనేజ్‌మెంట్ వ్యూహాలను మాజీ క్రికెటర్లు దినేశ్ కార్తిక్, రికీ పాంటింగ్ తప్పుబట్టారు. మాంచెస్టర్ వేదికగా ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టు జరుగుతోంది. తొలి రోజు భారత్ నాలుగు వికెట్లను కోల్పోయింది. రిషభ్ పంత్ గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. దీంతో రవీంద్ర జడేజా బ్యాటింగ్‌కు వచ్చాడు. హాఫ్ సెంచరీ చేసిన సాయి సుదర్శన్ షార్ట్ పిచ్ బంతి ఎరకు చిక్కాడు. అనంతరం అంతా వాషింగ్టన్ సుందర్ క్రీజ్‌లోకి వస్తాడనుకుంటే.. శార్దూల్ ఠాకూర్ బ్యాటింగ్‌కు దిగాడు. ఇదే రికీ, డీకేలను ఆశ్చర్యానికి గురిచేసింది. భారత వ్యూహాలపై ప్రశ్నలు సంధించడానికి కారణమైంది.

"భారత బ్యాటింగ్ ఆర్డర్‌పై మేనేజ్‌మెంట్ నిర్ణయాలు నన్ను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. వాషింగ్టన్ సుందర్ చాలా బాగా ఆడుతున్నాడు. బ్యాటర్‌గా గుర్తింపుపొందిన ఆటగాడు. రిషభ్ పంత్ రిటైర్డ్ హర్ట్, సాయి సుదర్శన్ ఔటయ్యాక తప్పనిసరిగా వాషింగ్టన్ సుందర్ వస్తాడని భావించాం. కానీ, అనూహ్యంగా శార్దూల్ ఠాకూర్‌ను పంపించింది. ఇన్నింగ్స్‌ను నిర్మించడంలో సుందర్ బెటర్. కొత్త బంతి నేపథ్యంలో రెండో రోజు శార్దూల్ ఎలా ఆడతాడనేది ఆసక్తికరమే" అని డీకే వెల్లడించాడు.

**నంబర్లు చూసినా సరిపోతుందిగా: పాంటింగ్**

"ఒక్కసారి గణాంకాలు చూసినా బాగుండేది. టెస్టుల్లో వాషింగ్టన్ సుందర్ సగటు 39 కాగా.. శార్దూల్ సగటు 17 మాత్రమే. అందుకే, అతడిని ముందు పంపించాల్సింది కాదు. అతడేమీ నైట్ వాచ్‌మెన్‌గా రాలేదు. ఆటకు అప్పటికి 40 నిమిషాల సమయం ఉంది. బంతి కూడా కొత్తగానే స్పందిస్తోంది" అని ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ వ్యాఖ్యానించాడు.

**సుందర్ బెటర్ ఆప్షన్: రవిశాస్త్రి**

"శార్దూల్ కంటే సుందర్‌ను ముందు పంపించాలని చెప్పేందుకు చాలా కారణాలు ఉన్నాయి. తొలి టెస్టు శార్దూల్ చెత్త షాట్‌కు ఔటయ్యాడు. లూజ్ షాట్లను ఆడాడు. అందుకే, శార్దూల్ కంటే సుందర్‌ను ముందు పంపి ఉంటే బాగుండేది. క్రీజ్‌లో పాతుకుపోవడంలో సుందర్ బెటర్ ఆప్షన్" అని రవిశాస్త్రి వెల్లడించాడు. అయితే, శార్దూల్ (19ని) కూడా నిలకడగా ఆడుతూ రవీంద్ర జడేజా (19ని)తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్తున్నాడు.

# పంత్.. ఇలా ఎప్పుడూ రివర్స్‌స్వీప్ ఆడొద్దు: రికీ పాంటింగ్

: ఇంగ్లాండ్ పేసర్ క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ ఆడుతూ భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ (%=అంఫ్షుఎష్ణ ఖ్రుత్%) తీవ్రంగా గాయపడ్డాడు. బంతి ఎడ్జ్ తీసుకొని నేరుగా కుడిపాదం మీద పడింది. దీంతో విపరీతమైన నొప్పితో పంత్ బాధ పడ్డాడు. వాపు రావడంతోపాటు రక్తం కూడా కారింది. నడవలేకపోయిన పంత్‌ను గోల్ఫ్‌కార్ట్ మెడికల్ అంబులెన్స్‌లో తరలించారు. అయితే, అతడి గాయంపై మాజీ క్రికెటర్లు రవిశాస్త్రి, రికీ పాంటింగ్ స్పందించారు. అయితే, ఆ లక్షణాలను చూస్తుంటే విరిగినట్లే అనిపిస్తోందని, అలా జరగకుండా ఉండాలని కోరుకుందామని రికీ పాంటింగ్ వ్యాఖ్యానించాడు.

"గ్రౌండ్ మీద పాదం పెట్టేందుకూ పంత్ అల్లాడిపోయాడు. గోల్ఫ్ కార్ట్ వచ్చేవరకూ దాదాపు ఆరు నిమిషాల పాటు చాలా ఇబ్బందిపడ్డాడు. బంతి తగిలిన వెంటనే పాదం వాచిపోయింది. ఇదే నన్ను ఆందోళనకు గురిచేసే అంశం. పాదం ఎముక ఏమైనా విరిగిందా అనే అనుమానం నాకు వచ్చింది. దానిమీద ఎలాంటి బరువు పెట్టకుండానే నొప్పిని తట్టుకోలేకపోతున్నాడు. విరగడం లేదా క్రాక్ ఇవ్వడం జరిగితే మాత్రం మ్యాచ్‌కు దూరమైనట్లే. అలాకాకుండా ఉంటే మాత్రం పంత్‌ను ఎలాగైనా సిద్ధం చేసే అవకాశం వైద్య బృందానికి ఉంటుంది. అయితే, మరెప్పుడూ ఇలాంటి రిస్కీ రివర్స్ స్వీప్ షాట్లను పంత్ ఆడడని ఆశిస్తున్నా. ఇప్పుడు మ్యాచ్ పరిస్థితిని గమనిస్తే.. శార్దూల్ బ్యాటింగ్‌కు దిగాడు. బాగానే ఆడుతున్నాడని అనిపిస్తోంది. కానీ, పంత్ ఆడిన విధానం, అతడు తీసుకొచ్చే జోష్ భారత్ జట్టుకు చాలా అవసరం. అతడు ఉంటే ప్రత్యర్థిపై తీవ్ర ఒత్తిడి ఉంటుందనేది కాదనలేని వాస్తవం. భారత అభిమానులంతా పంత్ గాయం తీవ్రమైంది కాకూడదని కోరుకోవాలి. అతడు దూరమైతే టీమ్ఇండియాకు తీవ్ర నష్టమే అవుతుంది" అని పాంటింగ్ వెల్లడించాడు.

**అతడి ఫేస్ చూస్తుంటే..: రవిశాస్త్రి**

"రిషభ్ పంత్ గాయం ఎలాంటిదో అతడి ముఖం చూస్తేనే తెలుస్తుంది. ఆ నొప్పిని భరించలేకపోయాడు. తీవ్రమైందిగానే అనిపిస్తోంది. వాపు, రక్తం రావడం చూశాం. ఇవాళ ఉదయం ఆ వాపు తగ్గుముఖం పడితే అది మంచి వార్తే అవుతుంది. రాత్రంతా ఐసింగ్ చేసినా ఉదయం లేచినప్పుడు నొప్పిగానే ఉంటుంది. అయితే, పాదం ఎముక విరగడం లేదా పగుళ్లు రావడం వంటివి కాకూడదని అందరం ఆశిద్దాం'' అని రవిశాస్త్రి వెల్లడించాడు.

# అతడు ఆడలేకపోతే నష్టమే కానీ.. ఎలాగైనా భర్తీ చేసుకుంటాం: సుదర్శన్

భారత స్టార్ ఆటగాడు రిషభ్ పంత్‌ను గాయాలు వెంటాడుతూనే ఉన్నాయి. మూడో టెస్టులో చేతికి గాయం.. ఇప్పుడు నాలుగో మ్యాచ్‌లో కాలికి గాయమైంది. వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ ఆడే క్రమంలో బంతి బలంగా పంత్ కాలును తాకింది. అతడి గాయం పరిస్థితిపై ఇవాళ ఓ క్లారిటీ రానుందని యువ ఆటగాడు సాయి సుదర్శన్ వెల్లడించాడు. తొలి రోజు మ్యాచ్ ముగిసిన అనంతరం సాయి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఒకవేళ పంత్ బ్యాటింగ్‌కు రాకపోయినా మిగతా బ్యాటర్లు బాధ్యత తీసుకుంటారని వెల్లడించాడు."పంత్ గాయం నొప్పి తీవ్రమైందే. అతడిని ఇప్పటికే స్కానింగ్ కోసం పంపారు. ఇవాళ పూర్తి సమాచారం రానుంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇప్పటివరకు బాగానే ఆడాడు. ఒకవేళ అతడు మళ్లీ క్రీజ్‌లోకి దిగకపోతే మాకు నష్టమే అవుతుంది. కానీ, మిగతా బ్యాటర్లు మరింత బాధ్యతగా ఆడేందుకు ప్రయత్నిస్తారు. మాకు ఆల్‌రౌండర్లు ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌ను మరింత లోతుగా తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తాం. తొలి టెస్టు హాఫ్ సెంచరీ చేయడం ఆనందంగా ఉంది. ఈ మ్యాచ్‌లో ఆడేటప్పుడు అస్సలు ఒత్తిడిగా భావించలేదు.




# మా వద్ద 88 కోట్ల పేజీల డేటా ఉంది

## ప్రజల సమ్మతితో సేకరించిందే
## అందుకే కులగణన సర్వేను ఎవరూ సవాల్ చేయలేరు
## ఏఐసీసీ సదస్సులో సీఎం రేవంత్

12లో

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: "తెలంగాణలో నిర్వహించిన కులగణన సర్వేకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర 88 కోట్ల పేజీల డేటా ఉంది. ప్రజల వ్యక్తిగత ఆమోదంతో ఇచ్చిన ఈ సమాచారమంతా పూర్తి వాస్తవాలతో కూడుకున్నది. అందుకే దీని నిబద్ధతపై ఎవరినైనా సవాల్ చేయగలుగుతున్నా. ఈ డేటా ఆధారంగానే ఓబీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ల బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికి పంపగా మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని ఆమోదించేలా ఒత్తిడి తేవాలని మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీతోపాటు ఇతర ఎంపీలను కోరడానికే ఇక్కడికొచ్చా" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ బిల్లులకు ఆమోదం లభించాక ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కూడా పెరుగుతాయని ప్రకటించారు. గురువారం సాయంత్రం దిల్లీలో జరిగిన ఏఐసీసీ సదస్సులో కులగణనపై ప్రజంటేషన్ అనంతరం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. "సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణలో రాహుల్‌గాంధీ చేసిన వాగ్దానాన్ని నెరవేర్చడానికి ముందడుగేశా. కులగణనతో తమకేమవుతుందోనన్న అనుమానం అగ్రవర్ణాల్లో ఉండేది. అందుకే వారిని పదేపదే పిలిచి మాట్లాడా. సమాజంలో మార్పులు వస్తున్నప్పుడు ఆమోదించాలని సూచించా. వాటిని అంగీకరించకుంటే అవి అడ్డుతొలగించుకుంటూ పోతాయని, అదే మనం సంతోషంతో ఇస్తే మన గౌరవం పెరుగుతుందని చెప్పా. అందరికీ నచ్చజెప్పి 2024 ఫిబ్రవరి 4న సర్వే మొదలుపెట్టి 2025 ఫిబ్రవరి 4వ తేదీకి పూర్తిచేశాం. ఫిబ్రవరి 4ను 'సామాజిక న్యాయ దినోత్సవం'గా ప్రకటించాం. మా నాయకుడు రాహుల్‌గాంధీ ఆదేశం లక్ష్మణరేఖతో సమానం. అందుకే ఏడాది కాలంలోనే అన్నీ పూర్తిచేశాం. మిగతా రాష్ట్రాల్లోనూ అధికారమిస్తే ఇదే చేసి చూపిస్తామని ప్రజలకు పార్టీ ఎంపీలంతా నమ్మకం కలిగించాలి. మేం కులగణన కింద ఎంపిక చేసిన 56 ప్రశ్నల ద్వారా సమాజానికి మెగా హెల్త్‌చెకప్ నిర్వహించాం. ఆస్తులు లేకున్నా చదువుంటే ఉన్నతస్థానానికి చేరొచ్చని దీని ద్వారా తేలింది. ముఖ్యంగా ఇంగ్లిష్ మీడియం చదువుల ద్వారా ఎదిగారు. చదువులేక భూస్వాములు కూడా వెనుకబడి ఉన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం కోసం ఖర్గే, రాహుల్‌తోపాటు ఎంపీలంతా పార్లమెంటులో తెలంగాణ గొంతుకగా మారి పోరాడాలి. బిల్లులను ఆమోదిస్తే తెలంగాణలో ఓబీసీలతోపాటు ఎస్సీల రిజర్వేషన్లు 17.5 శాతానికి, ఎస్టీల రిజర్వేషన్లు 10% శాతానికి పెరుగుతాయి. ఇది దేశానికి రోడ్‌మ్యాప్. తెలంగాణ మోడల్‌గా చెప్పడానికి ఎవరికైనా ఇబ్బందిగా ఉంటే 'రేర్ మోడల్' అని తీసుకోవాలని చెబుతున్నా. ఆ రేర్ అన్న పదానికి అర్థమేంటో తర్వాత చెబుతా" అని రేవంత్ అన్నారు. సోనియా లేఖ నాకు ఆస్కార్, నోబెల్‌లతో సమానం తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించినందుకు అభినందిస్తూ సోనియా గాంధీ తనకు లేఖ రాయడాన్ని జీవితకాల సాఫల్యంగా, ఆస్కార్ అవార్డు, నోబెల్ బహుమతితో సమానంగా భావిస్తున్నట్లు రేవంత్ తెలిపారు. ఆమోదిస్తే సరి... లేదంటే మోదీని తప్పిస్తాం - ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో రాహుల్‌గాంధీ ఒత్తిడి కారణంగానే నల్ల సాగు చట్టాలను రద్దు చేసి రైతులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాల్సి వచ్చింది. జనగణనలో కులగణనకు అంగీకరించక తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు కూడా తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపక తప్పదు. లేదంటే మోదీని తప్పించి అనుకున్నది సాధిస్తాం.




# 50 శాతం రిజర్వేషన్ల గోడ బద్దలు కొడతాం

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: 'రేవంత్‌రెడ్డి కులగణన చేపట్టి ఆయన తన బాధ్యతలను ఎంతో విజయవంతంగా నిర్వర్తించారు. ఇప్పుడు ఈ డేటాను ఉపయోగించుకొని ప్రజల జీవితాలను మార్చడమే ఆయన ముందున్న కర్తవ్యం' అని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగణన సర్వే వివరాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు తీసుకురావడానికి దారితీసిన పరిస్థితులపై పార్టీ ఎంపీలకు గురువారం ప్రజంటేషన్ ఇచ్చారు. ఇక్కడి ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాహుల్ మాట్లాడారు. సర్వే వివరాల గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వివరించిన తర్వాత ఆయన పార్టీ నేతలను ఉద్దేశించి ప్రసంగించారు. "తెలంగాణలో ఏం జరుగుతోందో... దాన్ని అడ్డుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఏంచేస్తోందో దేశ ప్రజలకు చెప్పడం ఇక మా బాధ్యత. మేం 50% రిజర్వేషన్ల గోడను బద్దలుకొడతామని చెప్పాం. అందుకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పించే బిల్లులను పాస్‌చేసి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపితే కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోంది.

ఈ విషయాన్ని పార్లమెంటులో ప్రస్తావించి 50% గోడను బద్దలు కొట్టడమే మా పని. కులగణన నిర్వహణలో రేవంత్‌రెడ్డి, తెలంగాణ నాయకులు, నిపుణుల కమిటీ సభ్యులు అద్భుతంగా పనిచేశారు. ఇది తెలంగాణ ప్రజలకో గొప్ప ముందడుగు. ఇందులో భాగస్వామినైనందుకు గర్వపడుతున్నా. ఖర్గే మద్దతు తెలపకపోతే ఇది సాధ్యమయ్యేదికాదు. ఇదే సమయంలో ఒక వ్యక్తిగత అభిప్రాయం చెప్పాలనుకుంటున్నా. దీంతో మిగతావాళ్లు అంగీకరించకపోవచ్చు. కానీ నా మనసులో మాట చెబుతున్నా. దళితులు, ఆదివాసీలు, మహిళల సమస్యలు వచ్చినప్పుడు కాంగ్రెస్‌పార్టీ సరిగానే స్పందిస్తోంది. ఓబీసీల అంశాలు వచ్చినప్పుడు వాటిని అర్థంచేసుకోవడంలో, చర్యలు తీసుకోవడంలో కొంత వెనుకబడి ఉన్నట్లు భావిస్తున్నా. వారి ఆకాంక్షలు, సమస్యలపై సరిగా స్పందించకపోవడంవల్ల మనమే భాజపాకు అవకాశాన్ని ఇచ్చినట్లు భావిస్తున్నా. కాంగ్రెస్ పార్టీగా మనం అన్ని సామాజికవర్గాల సమస్యల పట్ల స్పందించాలి. కాంగ్రెస్ నిజాయతీతో ఉందని ప్రతి సామాజికవర్గం భావించాలి. ప్రతి ఒక్కరినీ పరిగణనలోకి తీసుకొని భారతీయులందర్నీ రక్షిస్తోందన్న నమ్మకం కలిగించాలి" అని తెలంగాణ కాంగ్రెస్ నాయకులతోపాటు, కాంగ్రెస్ ఎంపీలందరికీ రాహుల్ పిలుపునిచ్చారు.

సమావేశానికి హాజరయ్యేందుకు వస్తున్న రాహుల్ గాంధీతో రేవంత్‌రెడ్డి కరచాలనం. చిత్రంలో ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గే

రేవంత్‌రెడ్డికి కష్టమవుతుందేమో అనుకున్నా

తెలంగాణలో కులగణన సర్వే నిర్వహిస్తామని చెప్పినప్పుడు మనసులో ఎక్కడో అనుమానం ఉండేది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కష్టమవుతుందేమోననుకున్నా.

# అవినీతి కాలుష్యం వెదజల్లుతున్న కాలుష్య నియంత్రణ మండలి.. !

## ( బడా బాబుల అడుగులకు మడుగులొత్తుతున్న అధికారులు.. )

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, జులై 24 ( భారత శక్తి ) :హైదరాబాద్ మహానగరం శివార్లలోనే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వందల కొద్ది కెమికల్ కంపెనీలు నెలకొని ఉన్నాయి.. జనాలకు ఉపయోగపడే ప్రోడక్ట్ తయారీ మంచిదే.. కానీ ఈ కంపెనీల యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడమే కొంపలు ముంచుతోంది.. ఒక కెమికల్ కంపెనీ స్థాపించాలంటే దానికి ఎన్నెన్నో విధులు, ఎన్నెన్నో పద్ధతులు ఉంటాయి.. ఈ మేరకు ప్రభుత్వం వారికి దిశా నిర్దేశం చేస్తుంది.. ఆ పద్ధతులను అనుసరిస్తూ కంపెనీలు నడపాల్సి ఉంటుంది.. కానీ ఇన్ని వందల కంపెనీలలో కనీసం ఏ ఒక్క కంపెనీ కూడా మినిమమ్ నార్మ్స్ పాటించకపోవడం పెను ప్రమాదంగా పరిణమించింది.. ఇలాంటి కంపెనీల నుంచి కాలుష్యం పెద్ద మొత్తంలో వెలువడుతూ ఉంటుంది.. ఆ వెలువడిన కాలుష్యాన్ని ఒక పద్ధతిలో, నిర్దేశించిన ప్రాంతానికి తరలించి దానిని శుద్ధి చేయాల్సిన బాధ్యత కంపెనీల మీద ఉంటుంది.. కానీ అలా జరగడం లేదు.. కంపెనీల నుంచి వెలువడుతున్న కెమికల్ నీరు, వాయు కాలుష్యం యధా తదంగా గాలిలో, భూమిలో కలిసిపోతున్నాయి.. వీటన్నిటినీ కట్టడి చేయాల్సిన కాలుష్య నియంత్రణ మండలి అధికారులు లంచాలకు అలవాటుపడి చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు.. కంపెనీ చాలా చక్కగా అన్ని వ్యవహారాలూ, నిబంధనలూ పాటిస్తున్నట్లు రిపోర్ట్స్ తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తున్నాయి.. దీంతో గాలి, నీరు, నెల అన్నీ కాలుష్య కాసారంలో మునిగిపోతున్నాయి.. మనుషులే కాకుండా జంతువులు, పక్షులు సైతం కనుమరుగైపోతున్నాయి..

నిజానికి నియంత్రణ బాధ్యత తీసుకున్న కాలుష్య నియంత్రణ మండలి ఏమి చేస్తోంది..? ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు కింద స్థాయినుంచి ఉన్నత స్థాయి వరకు అందరూ ఏమి చేస్తున్నారు..? వారికి బాధ్యత లేదా..? తమ తోటి మనుషులు కాలుష్య కోరల్లో చిక్కుని విలవిల్లాడిపోతుంటే వీరు మాత్రం అందిన కాడికి ఫ్యాక్టరీల యాజమాన్యం నుంచి అందుకుంటూ వికృత చేష్టలు చేస్తున్నారు.. వీరికి అక్రమ సంపాదన మీద ఉన్న ఆసక్తి సాటి మనిషి ప్రాణాల మీద ఉండటం లేదు..

ఎన్నెన్నో చూశాం... ఇలాంటి కంపెనీల వల్ల ఎన్ని చోట్ల భూమి నాశనం అయ్యిందో.. తాగు నీరు కలుషితం అయ్యాయో.. గాలి కూడా విషతుల్యం అయ్యిందో..? కానీ ప్రభుత్వాలు కానీ, ప్రభుత్వాధికారులు గానీ ఇసుమంతైనా స్పందించడం లేదు.. దీని పర్యవసానం భవిష్యత్తులో భయంకరంగా ఉంటుంది.. కలుషితం అవుతున్న ప్రకృతి కన్నెర్ర జేస్తుంది.. ఇప్పటికే చేస్తోంది కూడా.. ఎన్నెన్నో విపత్తులు సామాన్య, అమాయక ప్రజలు ఎదుర్కొంటున్నారు.. బలిసిన వాళ్ళు మాత్రం బాగానే బ్రతికేస్తున్నారు.. అవసరమైతే ఆక్సిజన్ సైతం కొనుగోలు చేసి వినియోగిస్తున్నారు.. మరి సామాన్యుడి పరిస్థితి ఏమిటి..? ఈ భూమ్మీద జనమ ఎత్తినందుకు, ఆరోగ్యంగా బ్రతికే హక్కు కూడా లేకుండా పోతోంది.. తమ తప్పు లేక పోయినా అన్యాయంగా ప్రాణాలు కోల్పోతున్నారు.. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి నడుం కట్టింది " ఫోరమ్ ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ " సంస్థ.. మాతో మీరు చేతులు కలపండి.. కాలుష్య భూతాన్ని తరిమికొడదాం..




దిల్లీ, హైదరాబాద్: "దేశంలో మొట్టమొదటిసారి కులవ్యవస్థపై 'కాంపోజిట్ బ్యాక్‌వర్డ్‌నెస్ ఇండెక్స్' తయారు చేశాం. విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు, కుటుంబం, ఆస్తులు తదితర అంశాల్లో బీసీలు ఎంత వెనకబడి ఉన్నారనే విషయాలను గణాంకాలు సహా సమగ్రంగా నివేదికలో పొందుపర్చాం. దేశంలో ఇంతవరకు ఏ రాష్ట్రంలోనూ ఇంత శాస్త్రీయంగా, సాంకేతికంగా, సమగ్రంగా, పక్కాగా కులగణన చేయలేదు" అని నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. తెలంగాణలో చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే విధానం అమలు చేయాలని, దీనిపై ప్రజల్లో విస్తృతంగా చర్చించాలని సూచించింది. కులగణన, బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వం జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి ఛైర్మన్‌గా నియమించిన నిపుణుల కమిటీ రూపొందించిన నివేదికపై కమిటీ వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ కంచ అయిలయ్య గురువారం దిల్లీలో కాంగ్రెస్ పెద్దలకు ప్రజంటేషన్ ఇచ్చారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగిన ఈ సమావేశంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, పార్టీ తెలంగాణ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, నిపుణుల కమిటీ కన్వీనర్ ప్రవీణ్ చక్రవర్తి, సభ్యులు పురుషోత్తంరెడ్డి, శాంతా సిన్హా, సుఖ్‌దేవ్ థోరాత్, నిఖిల్ డే తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కులగణనపై నిపుణుల కమిటీతో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సమగ్రంగా చర్చించారు. కులగణన, 42 శాతం బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ చేపట్టిన తీరును భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. నివేదిక రూపకల్పనలో తీసుకున్న జాగ్రత్తలను కమిటీ సభ్యులు విశదీకరించారు. సుమారు రెండు గంటలపాటు ఈ సమావేశం జరిగింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు పార్లమెంటులో పోరాడాలని పార్టీ నిర్ణయించింది. తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపిన బీసీ బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వం.



# ఎస్సీలు, బీసీల మధ్య అంతరాన్ని తగ్గించాలి

దిల్లీ, హైదరాబాద్: సమాజంలో ఎస్సీల పట్ల అస్పృశ్యత భావం ఇప్పటికీ ఉందని, దాన్ని రూపుమాపే ప్రయత్నం చేయాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పిలుపునిచ్చారు. బీసీలు సామాజికంగా వెనుకబడినా వారి విషయంలో అస్పృశ్యత లేదన్నారు. బీసీలు, ఎస్సీల విషయంలో ఈ అంతరం ఉందని, దీన్ని తగ్గించాలని కోరారు. ఆయన గురువారం దిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ప్రజంటేషన్ కార్యక్రమంలోనూ, తన నివాసంలో జరిగిన కాంగ్రెస్ నేతలు, నిపుణుల కమిటీ భేటీలోనూ మాట్లాడారు. 'ఎక్స్' వేదికగానూ స్పందించారు. "ఎస్సీలు, బీసీలు, మైనార్టీలు కలిసి సామాజికంగా, రాజకీయంగా కాంగ్రెస్‌కు మద్దతిస్తే 60–70 శాతానికి చేరుతాం. రాహుల్ గాంధీ కులగణన నినాదం వినిపించడంతోనే విధిలేని పరిస్థితుల్లో దాన్ని మోదీ అంగీకరించాల్సి వచ్చింది. తెలంగాణలో చేసిన కులగణన గొప్ప విజయం. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 'సామాజిక న్యాయం 2.0' రాష్ట్రంలో ప్రారంభమైంది. ప్రభుత్వం కులగణన సర్వేను 99 శాతం బాగా చేసింది. ఒకటీ అర శాతం లోపం ఉంటే వెనుకంజ వేయకుండా సరిదిద్దాలి. మోదీ ఈడబ్ల్యూఎస్ కేటగిరీ కింద 10% రిజర్వేషన్లు కల్పించాక రిజర్వేషన్ల పరిమితి 60 శాతానికి చేరింది. తెలంగాణలో అగ్రవర్ణాలకు ఈ పది శాతంలోనూ, సాధారణ కోటాలోనూ వాటా దక్కుతుంది. బీసీలకు 42, ఎస్సీలకు 17, ఎస్టీలకు 10శాతం పోగా మిగతా అంతా జనరల్ కోటాయే. అందువల్ల రిజర్వేషన్ల పెంపుతో ఎవరికీ అన్యాయం జరగదు. రాహుల్ గాంధీ నేతృత్వంలో చేస్తున్న అలుపెరుగని పోరాటం దశాబ్దాలుగా విస్మరణకు గురైన కోట్ల మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్‌లకు గొంతుక ఇస్తోంది. కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఇతర ప్రధాన సంస్థల్లో వీరిని విస్మరిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికీ కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఓబీసీ ప్రొఫెసర్ పోస్టుల్లో 80%, ఎస్టీ ప్రొఫెసర్ పోస్టుల్లో 83% ఖాళీగా ఉన్నట్లు పార్లమెంటులో ఓ ప్రశ్నకు కేంద్రం ఇచ్చిన సమాధానం వెల్లడిస్తోంది" అని ఖర్గే పేర్కొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana .Published at Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy